జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 3 ఫిబ్రవరి 2025 సంపుటి : 17 సంచిక : 277 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# బీజేపీని గెలిపించాలి

## బీజేపీ గెలుపు కోసం హస్తినలో సీఎం చంద్రబాబు ప్రచారం

## ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపు



**ఢిల్లీ/అమరావతి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.
చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళ్ళు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ఇతర పార్లమెంట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. - మిగతా3లో



# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

- శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ
- ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదు
- ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉంది
- పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం
- సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి?

**విశాఖపట్నం**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్.. రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకో లేదని ఆయన విమర్శించారు. ఆదివారం విశాఖపట్నంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ తీరు చూస్తే.. రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలోనే కాదు.. కేంద్రంలో సైతం కూటమి ప్రభుత్వమే కొలువు తీరిందని.. కానీ నిధులు కేటాయింపులో ఏపీకి మాత్రం అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం - మిగతా3లో

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు



- ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు
- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న కర్నూలుకు హైకోర్టు జడ్జిల బృందం
- బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు

**నంద్యాల**

కూటమి ప్రభుత్వం త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నారని అన్నారు. - మిగతా3లో

# మావోయిస్టుల కుట్ర భగ్నం

- 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది.
- ఊసూరు - ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తింపు
- సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐఈడీ ధ్వంసం




# గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

- గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని
- మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలి
- అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరిక
- కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి



# ఢిల్లీలో బీజేపీదే అధికారం

- ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం..
- మార్చి 8న మహిళల ఖాతాల్లో..
- ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తాం
- బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదు
- ఏ ఒక్క మురికివాడను కూల్చం.. మోదీ భరోసా
- ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ

## మేం వాళ్లకే భయపడలేదు...

# ఈ పెద్దిరెడ్డి ఎంత!

- నువ్వు అడవి దొంగ.. పెద్దిరెడ్డి బండారం బయటపెట్టిన నాగబాబు
- పుంగనూరు నియోజకవర్గంలో జనసేన సభ
- హాజరైన నాగబాబు
- పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడు
- పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా భయపడేది లేదంటూ వ్యాఖ్యలు



**చిత్తూరు**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై జనసేన అగ్రనేత నాగబాబు సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని ఆరోపించారు.అడవి దొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు. పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమాస్తులు సంపాదించారని విమర్శించారు. అసెంబ్లీకి రాని పెద్దిరెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో చెరువులు ఆక్రమించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సోమల దగ్గర ఆదివారం "జనంలోకి జనసేన" పేరిట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో నాగబాబు పాల్గొని వైసీపీ, పెద్దిరెడ్డిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అవినీతి చేసిన వైసీపీ నేతలను జైలుకు పంపిస్తామని నాగబాబు హెచ్చరించారు. వైసీపీ ఖాళీ అయిపోతోంది. - మిగతా3లో




## మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం

- బ్యూరోక్రాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మలా సీతారామన్
- ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారు
- ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారు
- ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదు
- నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది

# ఢిల్లీలో బీజేపీదే అధికారం

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.

పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.



### పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

### స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడుల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

### మహిళలందరికీ రక్షణ కవచం

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

### అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్సిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

### బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

### నెహ్రూ, ఇందిరపై చురకలు

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

### కార్యకర్తలకు దిశానిర్దేశం

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యుటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

## మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.



### స్వతంత్ర పరిశీలకులను నియమించండి..
### ఈసీకి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులే ఉండటంతో పార్టీల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కార్యకర్తలపై దాడుల ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల కమిషన్‌కు ఆదివారంనాడు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి స్వతంత్ర పరిశీలకులను నియమించాలని ఈసీని కోరారు. ఆప్ వలంటీర్లకు రక్షణ కల్పించాలని, కార్యకర్తలపై దాడులను నిలువరించడంలో విఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు విజ్ఞప్తి చేశారు. దాడుల ఘటనలకు బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. శనివారంనాడు రోహిణి ఏరియాలో జరిగిన బహిరంగం సభలో ఆప్ ఎమ్మెల్యే మొహిదర్ గోయల్‌పై దాడి జరిగిందన్నారు. సెక్టార్ 11లోని పాకెట్ హెచ్ నివాసులతో గోయెల్ మాట్లాడుతుండగా ఆయనపై దాడి జరిగినట్టు చెప్పారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా ఆప్ కార్యకర్తలపై బీజేపీ వర్కర్లు దాడికి పాల్పడినట్టు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఎన్నికల కమిషన్‌కు శనివారంనాడు లేఖ రాశారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు..
## త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

## "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం'

రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే.. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా.. ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు. నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోందని చెప్పారు నిర్మలా సీతారామన్. డైరెక్ట్ ట్యాక్స్‌ల భారాన్ని వీలైనంత వరకూ తగ్గించాలని చూసినట్టు తెలిపారు. ట్యాక్స్ కట్టడాన్ని చాలా మంది ఓ గౌరవంగా భావిస్తున్నారని, వాళ్ల గౌరవానికి తగ్గట్టుగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సామాన్యుల మనసు తెలుసు కుంటారని, వాళ్ల మాటలు వింటారని అన్నారు నిర్మలా సీతారామన్. అందుకే ట్యాక్స్ మినహాయింపు ఇవ్వగలిగామని వెల్లడించారు. ప్రజల కోసం తీసుకొచ్చిన బడ్జెట్ అని వివరించిన ఆమె..పన్ను తగ్గింపు విషయాన్ని చెప్పగానే ప్రధాని మోదీ అంగీకరించారని అన్నారు. కాకపోతే కొంత మంది బ్యూరోక్రాట్స్‌ని ఒప్పించడానికే చాలా సమయం పట్టిందని తెలిపారు. "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం" అని స్పష్టం చేశారు. ఈ పన్ను మినహాయింపు గురించి ఆర్థికమంత్రి ప్రకటన చేసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బల్ల చరిచారు. ఆమె నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందించారు. కేంద్రమంత్రులు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తరవాత ప్రధాని మోదీ ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ దగ్గరకు వెళ్లి అభినందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని కితాబునిచ్చారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మవోయిస్టులు, భద్రత దళాల మధ్య బీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాండ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు–ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు. మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 24 మంది మరణించారు. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.

## గిరిజన వ్యవహారాల శాఖను
## ఉన్నత కులాల వారికి ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమిం చాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.

మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాజీనామా చేస్తా..
## అయోధ్య ఎంపీ సంచలన ప్రకటన



**అయోధ్య:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 22 ఏళ్ల దళిత యువతి దారుణ హత్య సంచలనమైంది. బాధిత కుటుంబాన్ని కలిసిన సమాజ్‌వాద్ పార్టీ అయోధ్య ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ ఘటనపై ఆదివారంనాడు ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్చారు. "ఆమెను కాపాడలేకపోయాను, నేను రాజీనామా చేస్తాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పక్కనే ఉన్న మాజీ మంత్రి నారాయణ్ పాండే పవన్, ఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్ ఆయనను ఊరడించే ప్రయత్నం చేశారు. మృతురాలి కోసం పోరాడాలని, ఆమెకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందిస్తూ, ఢిల్లీ వెళ్తాను.. లోక్‌సభలో ప్రధాని ముందు ఈ అంశం లేవనెత్తుతాను, ఆ విషయంలో న్యాయం జరక్కుండే లోక్‌సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానంటూ కంటతడి పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

### ఏం జరిగింది?

గత గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన దళిత మహిళ ఆ గ్రామానికి 500 మీటర్ల దూరంలోని ఒక కాలువలో మృతదేహంగా శనివారం ఉదయం కనిపించింది. ఆమె కాళ్లు, చేతులు కట్టేసి ఉండటంతో పాటు శరీరంపై పలు చోట్ల లోతైన గాయాలు, ఫ్రాక్చర్లు ఉన్నాయని, కళ్లు తీసేశారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలి వద్దే జరిగిన దారుణం చూసి మృతురాలి సోదరి, ఇద్దరు మహిళలు స్పృహతప్పి పడిపోయారు. కాగా, శుక్రవారం రాత్రి యువతి కనిపించకుండా పోయినట్టు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశామని, మృతదేహం కనిపించడంతో పోస్ట్‌మార్టం కోసం పంపామని, రిపోర్ట్ రాగానే తదుపరి చర్యలు తీస్కుంటామని సర్కిల్ ఆఫీసర్ అషుతోష్ తివారి తెలిపారు. అయితే పోలీసులకు సకాలంలో ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి గాలింపు చర్యలు చేపట్టలేదని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఘటనా స్థలికి పెద్దఎత్తున చేరుకున్న గ్రామస్థులు బాధితురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేసుపై విచారణ జరుపుతున్న పోలీసులు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# మేం వాళ్లకే భయపడలేదు... ఈ పెద్దిరెడ్డి ఎంత!

-మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లోపు వైసీపీలో ఎవరూ ఉండరని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ అందరూ పెద్దిరెడ్డికి భయపడతారు... మీరు కూడా జాగ్రత్త అని కొందరు చెప్పారని నాగబాబు వెల్లడించారు. అయితే... పెద్దిరెడ్డి కాదు... ఇంకే రెడ్డి వచ్చినా తాము భయపడబోమని చెప్పానని తెలిపారు. "పెద్దిరెడ్డికే కాదు... వాళ్ల నాయకుడు జగన్ కు, జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డికే భయపడలేదు... ఇతనెంత! మేం న్యాయంగా, ధర్మంగా ముందుకెళ్లే పవన్ కల్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నాం... మాకు పెద్దిరెడ్డి కాదు కదా... సుబ్బారెడ్డి, మరో పిచ్చిరెడ్డి వచ్చినా భయపడేది లేదు" అని నాగబాబు స్పష్టం చేశారు.

పెద్దిరెడ్డి భూ దోపిడీకి పాల్పడ్డాడని, తను దోచుకున్న భూముల రికార్డులు లేకుండా మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం చేయించాడని ఆరోపించారు. తగలబడిన ఫైళ్లలో చాలావరకు 22ఏ కింద ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించిన పత్రాలేనని సీఐడీ అధికారులు నిర్ధారించారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో, తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరని నాగబాబు హెచ్చరించారు. శాసనసభ చుట్టుపక్కలకు రావడానికి కూడా వైసీపీ నేతలకు ధైర్యం సరిపోవడంలేదని నాగబాబు ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడంలేదని వైసీపీ నేతలు అంటున్నారని, సభకు వస్తే కదా మైక్ ఇచ్చేది లేనిదీ తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి గొంతుక వినిపించాలని ఈ సందర్భంగా జగన్ రెడ్డికి కూడా చెబుతున్నానని అన్నారు.

**పెద్దిరెడ్డి వారిని బెదిరించారు..**

"పెద్దిరెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి. జగన్ రెడ్డితో పాటు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి. పెద్దిరెడ్డికి ఇక్కడెవరూ భయపడటం లేదు. పెద్దిరెడ్డి అన్యాయాలు, అక్రమాలు అన్నీఇన్నీ కావు. భూకబ్జాలు చేసి మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్లను దగ్ధం చేయించారు. తిరుపతిలో చెరువులను ఆక్రమించారు. పాలను తక్కువ ధరకే విక్రయించాలని పాడి రైతులను బెదిరించారు. అటవీశాఖ భూములను ఆక్రమించి ప్రభుత్వ నిధులతో రోడ్లు వేయించారు. వైసీపీలో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదలం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ప్రజా



సంక్షేమంపైనే దృష్టి పెట్టాం. కాస్త సమయం ఇచ్చి వైసీపీ మాజీ మంత్రుల భరతం పడతాం. వైసీపీ నేతలు పగటికలలు కంటున్నారు. వైసీపీ ఖాళీ అవుతోంది..విజయసాయిరెడ్డి పార్టీ వదిలి వెళ్లిపోయాడు. వచ్చే ఎన్నికల్లోపు ఏ ఒక్కరూ వైసీపీలో ఉండే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకముందే ఏమీ చేయలేదంటూ వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం. పెన్షన్లను ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్తున్నాం. ఎన్డీయే ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చాం. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా చేశాం. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. వైసీపీ నేతలకు కళ్లు కనిపించడం లేదా..? ఏడునెలల్లో మేము చేసిన అభివృద్ధి వైసీపీకి కనిపించలేదా" అని నాగబాబు ప్రశ్నించారు.

"ఈ పెద్దిరెడ్డి రూ.2 లక్షల కోట్ల అక్రమ ఆస్తులను కూడబెట్టాడు. అన్నిటికన్నా సిగ్గు పడాల్సిన విషయం ఏంటంటే... ఓటర్లు ఓట్లు వేసి గెలిపిస్తే అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ ప్రజల తరఫున నీ గొంతు వినిపించడానికి ధైర్యం చాలని నీకు ఎమ్మెల్యే పదవి దండగ. నీకే కాదు... జగన్ తో కలిపి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచి ఉపయోగం ఏముంది? ఎందుకు మీరు శాసనసభకు రాలేకపోతున్నారు?" అంటూ నాగబాబు నిలదీశారు. ఇక, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడడం మానుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు చూడాలని హితవు పలికారు. "నోటికొచ్చినట్టు వాగే వైసీపీ సన్నాసులకు చెబుతున్నా... వృద్ధులు, వితంతువుల పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నాం. పెంచిన పెన్షన్లను ప్రతి నెల వాళ్ల ఇళ్ల వద్దనే ఇస్తున్నాం. దివ్యాంగులకు రెట్టింపు పెన్షన్లు ఇస్తున్నాం. గత జగన్ ప్రభుత్వం వచ్చిన మొదటి నాలుగు నెలల్లో రూ.250 పెన్షన్ పెంచడం తప్ప వేరే ఏ హామీ అమలు మొదలుపెట్టలేదు" అని నాగబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు తెచ్చుకున్నామని, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.12 వేల కోట్ల నిధులు సంపాదించుకున్నామని వివరించారు. దీపం పథకం ద్వారా 80 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని నాగబాబు తెలిపారు. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లకు రూ.361 కోట్లతో మరమ్మతులు చేయిస్తున్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం ఫీడర్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశామని వివరించారు.

ముఖ్యంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు... మరోవైపు 6 వేల పోలీసు ఉద్యోగాల నియామకాలకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని... ఉచిత ఇసుక అందించడం ద్వారా పేదలపై ఆర్థికభారం తొలగించామని నాగబాబు వివరించారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217, జీవో నెం.144 రద్దు చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో దాదాపు 20 ప్రముఖ కంపెనీలు రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకు వచ్చాయని, తద్వారా 4 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు.

గతంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.

# ఉత్తరాంధ్రతోపాటు సీమకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన చెందారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి.. ఆ దిశగా అడుగులు వేశామని ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు. అలాగే నాడు - నేడు కార్యక్రమం కింద ఎన్నో పాఠశాలలను సైతం అభివృద్ధి పరిచామని వివరించారు. కానీ సంపద సృష్టిస్తామని సీఎం చంద్రబాబు మాటలు ఏమయ్యాయి? సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ? అంటూ కూటమి ప్రభుత్వంపై ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ఏడాదికి రైతు భరోసా, అమ్మకు వందనం లేనట్టే.. మూడు సిలిండర్లకు ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారంటూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన విరుచుకు పడ్డారు. అయితే వైఎస్ జగన్ త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారని స్పష్టం చేశారు. కానీ ఒక నెల అటు, ఇటుగా



ఆయన ప్రజల మధ్యకు వస్తారన్నారు. అంతే తప్పా.. అందులో ఇబ్బంది ఏమీ లేదన్నారు. గతంలో తాము కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతు ఇచ్చామని ఈ సందర్భగా ఆయన పేర్కొన్నారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయమని విశాఖపట్నం వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఎందుకు చెప్పలేదంటూ చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స సూటిగా ప్రశ్నించారు. అయితే స్టీల్ ప్లాంట్ కోసం ప్రకటించిన ప్యాకేజీపై తమకు పలు అనుమానాలున్నాయని ముందే చెప్పామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే విజయ సాయి రెడ్డి రాజీనామాపై బొత్స స్పందించారు. వ్యక్తులకు ఆలోచనలు ఉంటాయన్నారు. ఆ ఆలోచన ప్రకారమే వారు చేస్తారని చెప్పారు. ఆ క్రమంలో ఆయన ఆలోచన ప్రకారం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారన్నారు. అందులో తప్పేముందంటూ అధికార పార్టీ నేతలకు ఎదురు ప్రశ్నించారు. తన ఉద్దేశంలో విజయ సాయి రెడ్డి రాజీనామా మీద డిస్కషన్ చేయవలసినంత పెద్ద అంశం అయితే కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఆయనను తాను కించపరచడం లేదన్నారు. అలాగని తాను పొగడడం లేదంటూ బొత్స సత్యనారాయణ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీ కేడర్‌లో నిస్తేజం

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను



కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు..

-మొదటిపేజీ తరువాయి

కర్నూలు దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనుందని తెలిపారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. కాగా.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా అదేశాలు జారీ చేశారు. హైకోర్టుకు కావాల్సిన స్థలం కోసం వసతుల అధ్యయనం చేశారు. అన్ని వసతులు ఉండే స్థలం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు అనంతరం జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. అయితే శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1937 నుంచి సీమ ప్రజల హృదయాల్లో ఉంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా స్వప్నంగానే మిగిలిపోయింది. కర్నూలులో 'హైకోర్టు బెంచ్' ఏర్పాటు చేస్తాం అంటూ 'ప్రజాగళం' సభలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు ప్రారంభించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది.

## అద్భుతం.. అస్సలు ఊహించలేదు..

## బడ్జెట్‌పై మంత్రి కీలక వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ మీద సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యతరగతి వేతన జీవులకు అనుకూలంగా బడ్జెట్ ఉందని, పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గించడం శుభపరిణామమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురవడాన్ని అంతా మెచ్చుకుంటున్నారు. తాజాగా బడ్జెట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు ఏపీ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్. వార్షిక పద్దు అద్భుతమని.. ఇలాంటి బడ్జెట్‌ను అస్సలు ఊహించలేదన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**కేంద్ర సాయం భేష్**

'ఎమ్ఎస్ఎమ్ఈ కోసం బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయం. పరిశ్రమల కోసం ప్రోత్సాహకాలు ఇచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు. బడ్జెట్‌లోని అంశాలు మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతాయి. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కనబెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం పోలవరాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఓర్వకల్లు, కడప, శ్రీ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి మంచి సహకారం అందుతోంది. రాష్ట్రం అడిగిన అన్ని అంశాలు కేంద్రం నుంచి వస్తున్నాయి. 22 మంది ఎంపీలు ఉన్న గత వైసిపి ప్రభుత్వం ఏం సాధించింది? వాళ్ల హయాంలో విద్యావ్యవస్థకు ఎంతో అన్యాయం జరిగింది. బొత్స హయాంలో విద్యా వ్యవస్థ ఎంత నిర్వీర్యమైందో అందరికీ తెలుసు. వైసిపి హయాంలో మాటలు చెప్పారు తప్ప పనులు కాలేదు' అంటూ సీరియస్ అయ్యారు మంత్రి కొండపల్లి.

## బీజేపీని గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి

అనంతరం చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ఎన్నికల ప్రచారం బిజెపికి మద్దతుగా చేయనున్నారు తెలుగువారి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రి ప్రచారం కొనసాగుతుంది

## మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్

**కడప :** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిధ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేడు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో -5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాధుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది.

# సంపాదకీయం

## గెలిపించేది పథకమేనా?

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ దేశంలో పేదరికం పెరిగిందనుకోవాలా? అభివృద్ధి జరగలేదని భావించాలా? అంటే తమ ఏలుబడిలో అభివృద్ధి బుల్లెట్ ట్రైన్‌లా పరుగులు తీసిందని ఇవే రాజకీయ పార్టీలు గొప్పలు చెప్పుకొంటున్నాయి. నిజంగా అభివృద్ధి జరిగితే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి కదా? అలాంటప్పుడు ఉచితాల అవసరం ఏమిటి? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీలో ఆప్ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉంది. అయినా ఈ ఎన్నికల్లో మరిన్ని ఉచితాలు ప్రకటించారంటే తమ ఏలుబడిలో పేదరికం పెరిగిందని అంగీకరిస్తారా? ఉపాధి కోసం సమీప రాష్ట్రాల ప్రజలు దేశ రాజధాని ఢిల్లీకి వలస వస్తున్నారు. ఢిల్లీలో ఉపాధి లభించని పక్షంలో ఈ వలసలు ఉండవు కదా! అయినా నిరుద్యోగ భృతి ఇస్తామనడం ఏమిటి? పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే డబ్బును దానకర్ణుల వలె పంచిపెట్టే అర్హత, హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందా? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీ వార్షిక బడ్జెట్ 75 వేల కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క రాజకీయ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే 40 వేల కోట్ల రూపాయలకు పైగా అవసరం. ఇదెలా సాధ్యం? అదేమంటే అప్పు చేస్తామంటున్నారు. మన రాజ్యాంగ నిర్మాతలు ఈ విపరీత పోకడలను ఊహించే కాబోలు రాష్ట్రాలు అప్పులు చేయడానికి కూడా పరిమితులు పెట్టారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లుగా ఈ పరిమితులకు రాష్ట్రాలు తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాల్లో అనుకూల ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఈ పరిమితులను పట్టించుకోకుండా అప్పులు చేసుకోనిస్తోంది. రాష్ట్రాలు మాత్రమే కాదు%-% కేంద్ర ప్రభుత్వం కూడా విచ్చలవిడిగా అప్పులు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు ప్రస్తుతం కోటి 81 లక్షల 74 వేల 284 కోట్లకు చేరింది. అంటే దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలకు అప్పు పెరగబోతోంది. రాష్ట్రాలు చేసిన అప్పులు కూడా కలుపుకొంటే ఈ మొత్తం రెట్టింపు అవుతుంది. రాష్ట్రాలు అప్పుపాలై బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీయదన్న గ్యారంటీ ఉందా? మన పొరుగున ఉన్న శ్రీలంకలో ఏం జరిగిందో చూశాం. ఒకప్పుడు సంపన్న దేశంగా ఒక వెలుగు వెలిగిన వెనెజువెలాలో ఉచితాల భారం పెరిగి ఇప్పుడు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. పట్టెడన్నం కోసం పడుపు వృత్తి చేయడానికి కూడా వెనుకాడని దుర్భర పరిస్థితులున్నాయి. ఇప్పుడు మన దేశంలో ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేసుకుంటూ పోతే ఈ అప్పులు రెట్టింపు అవడానికి ఎంతో సమయం పట్టదు. ప్రతి ఎన్నికల్లో ఒక కొత్త పథకాన్ని రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఎంత గొప్ప పథకమైనా దాని ప్రభావం ఒక ఎన్నికకు మాత్రమే పరిమితమవుతోంది. ఐదేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు మరో కొత్త పథకం ప్రకటించాల్సిన పరిస్థితి. 1983లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించిన ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రకటించి అధికారంలోకి వచ్చారు. 1989 ఎన్నికల్లో అధికారంలో కొనసాగడానికి ఈ పథకం అక్కరకు రాలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ పది వేల కోట్లు మాత్రమే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అప్పట్లో విప్లవాత్మక సంక్షేమ పథకంగా పేరొందింది. ఇప్పుడు విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బడ్జెట్‌లను కలిపితే ఐదు లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. నాలుగు దశాబ్దాల తర్వాత ఇప్పుడు రూపాయికే కిలో బియ్యం ఇవ్వడం వాంఛనీయమా? ఇప్పటి దాకా దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన ఉచితాల వెర్రి ఇప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు కూడా విస్తరించింది. దాని పర్యవసానమే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఫ్రీ హామీలు! దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాల ఆదాయం తక్కువ. ఇప్పుడు అక్కడ కూడా అప్పులు చేసి ఉచితాలు ఇచ్చుకుంటూ పోతే దేశం దివాలా తీయడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. ఉచితాలకు తాను వ్యతిరేకమని ప్రకటించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు కళ్లు మూసుకుంటున్నారు. ఆయన నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ కూడా ఉచితాల విషయంలో పోటీ పడుతోంది. మహారాష్ట్రలో ప్రతి మహిళకూ నెలకు రెండు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఢిల్లీలో ఒక్క మహిళకు నెలకు రెండున్నర వేలు ఇస్తామని ప్రకటించారు. పేదరికానికి నిర్వచనం మార్చి ఓట్లు కొల్లగొట్టేందుకు ఉచితాలను ప్రకటిస్తున్నారు. అంతిమంగా ఇది భారతదేశాన్ని పేద దేశంగా మార్చివేయదా? రాజకీయ పార్టీలు ఆయా ఎన్నికల్లో ప్రకటిస్తున్న ఉచితాలు ప్రజలకు హక్కుగా మారిపోతున్నాయి. దీంతో కొత్త పథకాల అన్వేషణ కొనసాగుతోంది. సంక్షేమం పేరిట అడ్డగోలుగా ప్రకటిస్తున్న పథకాల వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కుప్పకూలుతోంది. ఎన్నికల్లో ప్రకటించిన పథకాలను అమలు చేయగలుగుతున్నారా అంటే అదీ లేదు. దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విషయమే తీసుకుందాం! కర్ణాటకలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరిట పథకాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక గుడ్లు తేలేస్తున్నారు. అన్నీ ఉచితం అంటే ఎలా? అని మంత్రులు చిర్రుబుర్రులాడుతున్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వాటి అమలుకు నిధుల లేమి కారణంగా ప్రభుత్వం దిక్కులు చూస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అప్పులపాలైంది. ఇప్పుడు అమలులో ఉన్న పథకాలతో పాటు కొత్త పథకాలను అమలు చేయాలంటే మరిన్ని అప్పులు చేయాల్సిన పరిస్థితి. బడ్జెట్ పరిమితికి మించి 50 వేల కోట్ల రూపాయల వరకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అప్పు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. బిల్లులు చెల్లించలేని స్థితి ఉన్నందున రాష్ట్రం చేపడుతున్న నీటి పారుదల, ఇతర రంగాలలోని పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముఖం చాటేస్తున్నారు. ఈ పరిస్థితి తెలంగాణలోనే కాదు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో కూడా ఉంది. కొన్నేళ్ల క్రితం వరకు ఈ రాష్ట్రాలు సంపన్న రాష్ట్రాలుగా ఉండేవి. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు తెలంగాణను ధనిక రాష్ట్రంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఈ పదేళ్లలోనే అప్పులకోసం వెదుక్కోవలసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వచ్చిందంటే, అలవిగాని సంక్షేమ పథకాల వల్లే! చేసిన అప్పులు తిరిగి చెల్లించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు? అంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియని కారణంగా హామీలు ఇచ్చామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వంటి వారు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం కొత్త కాదు. పదేళ్ల క్రితం వరకు కేంద్రంలో కూడా అధికారంలో ఉంది. హామీలు ఇచ్చేటప్పుడు ముందూ వెనుకా చూసుకోవలసిన అవసరం ఉందో లేదో తెలియదా? తెలియదనడం సమర్థనీయం కాదు. ఎన్నికల ప్రణాళిక ప్రకటించే ముందు అందుకోసం ఒక కమిటీని నియమిస్తారు కదా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్యయనం చేయకుండానే ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ హామీలకు రూపకల్పన చేస్తుందా? మరోవైపు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు వేల కోట్లకు చేరుకున్నాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోయాయి. అయినా కొత్త కొత్త సంక్షేమ పథకాలను ప్రకటించడం బాధ్యతారాహిత్యమే అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇంతకంటే అధ్వానంగా ఉంది. తెలంగాణలో ఆదాయం తెచ్చిపెట్టడానికి హైదరాబాద్ అయినా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు అది కూడా లేదు. బటన్లు నొక్కడం మాత్రమే ముఖ్యమంత్రి చేయవలసిన పని అని భావించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిన కాడికి అప్పులు చేసి సంక్షేమం పేరిట డబ్బు పంచిపెట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా కుదువపెట్టారు. రాష్ట్ర అప్పులు పది లక్షల కోట్లకు చేరాయి. అప్పుడు ప్రతిపక్షంలో, ఇప్పుడు అధికార పక్షంగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఇదంతా తెలుసు. అయినా ఎన్నికల సందర్భంగా 'సూపర్ సిక్స్' పేరిట కొత్త పథకాలను కూటమి ప్రకటించింది. నిజానికి ఆ పథకాలు ప్రకటించకపోయినా కూటమి అధికారంలోకి వచ్చేది. సంక్షేమం పేరిట ప్రజలకు ఐదేళ్లలో రెండు లక్షల కోట్ల రూపాయలు పంచి పెట్టానని ప్రకటించుకున్న జగన్‌రెడ్డికి 11 సీట్లు చాలని ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పాలనా అనుభవం లేదా, అంటే కావాల్సినంత ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఆయనకు తెలియదా, అంటే తెలుసు. అయినా సూపర్ సిక్స్ అని కొత్త పథకాలు ఎందుకు ప్రకటించారంటే, ఎన్నికల గండం గట్టెక్కడానికి. తాజా ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఆయనకు ముఖ్యం.

# విద్యకు అరకొర నిధులు

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు అంతకంతకూ క్షీణించిపోతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తామని హామీనిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ మాటను ఎప్పుడో మర్చిపోయింది. బడ్జెట్‌లో విద్యకు మనం చేస్తున్న కేటాయింపులు ప్రపంచ దేశాలతో పోల్చితే చాలా తక్కువ. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు చక్కటి అభివృద్ధి సాధిస్తున్నాయి. అరకొర నిధుల కేటాయింపుతో విద్యాభివృద్ధి అసాధ్యం. జాతీయ విద్యా విధానంలో ప్రమాణాలతో కూడిన ఆధునిక, నాణ్యమైన విద్యను అందిస్తామని మోదీ గ్యారెంటీ పేరుతో విడుదల చేసిన సంకల్ప పత్రంలో బీజేపీ వాగ్దానం చేసింది. పాఠ్యప్రణాళిక ప్రక్రియ, ఉపాధ్యాయ శిక్షణ, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక అంశాలను వినియోగిస్తూ జ్ఞాన నైపుణ్యాలను ఆధునీకరిస్తామని హామీ ఇచ్చింది. జాతీయ విద్యా విధానంలో చెప్పినట్టుగా అత్యుత్తమ పాఠశాల విద్య అందించడానికి పీఎం శ్రీ, ఏకలవ్య పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కూడా హామీ ఇచ్చింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన మొదటి బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించింది. గణనీయమైన నిధులు, సంస్కరణల వాగ్దానాలు చేసినప్పటికీ అనేక కీలక అంచనాలను అందుకోవడంలో బడ్జెట్ విఫలమైంది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపై ప్రభుత్వ వ్యయం చాలా తక్కువగా కేవలం 2.7 శాతంగానే ఉన్నది. జాతీయ విద్యా విధానం స్థూల జాతీయోత్పత్తిలో 6 శాతాన్ని సిఫారసు చేసింది. విద్య నాణ్యతను ఈ తక్కువ వ్యయం నేరుగా ప్రభావితం చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2013-14 బడ్జెట్‌లో 3.16 శాతం నిధులను విద్యకు కేటాయించగా, 2024-25లో అది 1.53 శాతానికి తగ్గిపోయింది. ఉన్నతవిద్యకు కేటాయింపులు 2013-14లో 1.6 శాతం ఉండగా 2024-25లో ఒక శాతానికి పడిపోయాయి. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో 2.53 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించారు. అందులో పాఠశాల విద్యకు 1.5 శాతం, ఉన్నత విద్యకు 0.988 శాతం నిధులు దక్కాయి. ఈ మాత్రం నిధులతో దేశంలోని 1,50,000 ఉన్నత పాఠశాలల్లోని 10 వేల బడుల్లో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తామని, వచ్చే నాలుగేండ్లలో 40 వేల పాఠశాలలకు విస్తరిస్తామని ప్రతిపాదించారు. పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని, రూ. 500 కోట్లతో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో




దాదాపు 10 లక్షలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని నీతి ఆయోగ్ విడుదల చేసిన 'సాత్' (సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ హ్యూమన్ క్యాపిటల్) నివేదిక తెలిపింది. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 33 శాతం అధ్యాపకుల ఖాళీలు, ఐఐటీల్లో 40 శాతం, ఐఐఎంలలో 31.6 శాతం బోధన పోస్టులు ఖాళీగా ఉన్న విషయాన్ని, వాటిని భర్తీచేసే విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి పట్టించుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల్లో భారతీయ యూనివర్సిటీలు మూడు మాత్రమే ఉన్నాయి. నిధుల కేటాయింపు లేకుండా భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా పోటీ పడలేని పరిస్థితి ఉన్నది. అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కూడా బడ్జెట్ ప్రాధాన్యం ఇవ్వలేదు. ఉపాధిని పెంపొందించడానికి బలమైన వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం సిఫారసులు చేసినప్పటికీ, స్కిల్ ఇండియా మిషన్ 1.4 కోట్ల మంది వ్యక్తులకు శిక్షణను ఇచ్చినప్పటికీ విద్యా ఫలితాలను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మార్చడానికి మరింత మద్దతు అవసరమని నిపుణులు చెప్తున్నారు. కొత్తగా పరిశోధన కేంద్రాల స్థాపన, డిజిటల్ విద్యను మెరుగుపరచడానికి, అట్టడుగు వర్గాలకు అవసరమైన సహాయాన్ని అందించడానికి విద్యా రంగానికి మరిన్ని నిధులు కేటాయించాలి. భారత్ తన జీడీపీలో విద్యకు కేటాయిస్తున్న 2.53 శాతం నిధులు ప్రపంచవ్యాప్తంగా సిఫారసు చేసిన ఆరు శాతం కంటే తక్కువ కావడం గమనార్హం. 26 కోట్ల మందికి పైగా పాఠశాల విద్యార్థులున్న దేశంలో, ఉన్నత విద్యకు డిమాండ్ పెరుగుతున్న తరుణంలో విద్యకు ఇంత తక్కువ కేటాయింపులు సరికాదు. బీజేపీ ఎన్నికల వాగ్దానాలకు, ఆచరణలో విద్యా రంగానికి నిధుల కేటాయింపునకు నక్కకు నాకలోకానికి ఉన్న తేడాను తెలుపుతుంది. ఈ అరకొర నిధులతో విద్యారంగాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేం. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు చక్కటి, వినూత్న ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకుంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని మన దేశంలో విద్యకు చేసే ఖర్చును రెట్టింపు చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఫలితంగా..భారత్‌లోని మారుమూల ప్రాంతాలనే సంబంధం లేకుండావిద్యార్థులకు నాణ్యమైన బడులు, అందరికీ వనరుల లభ్యత, సమాన అవకాశాలుంటాయి.

# సంస్కరణా? సంఘర్షణా?

భావజాల ప్రేరణతో వ్యవహరించే భారతీయ జనతా పార్టీ మన సంవిధానం నిర్దేశించిన పై మాటల (అధికరణ 44) పట్ల చిత్తశుద్ధి చూపుతుందా? ఉమ్మడి పౌరస్మృతి అనే మాటలకు మాత్రం బాగా ప్రాధాన్యమిస్తుంది. ఇది అర్థం చేసుకోదగిన విషయమే. అయితే ఆ అధికరణలోని 'పౌరులు', 'దేశ వ్యాప్తంగా' అనే మాటలను మనం ఉపేక్షించకూడదు.

మన సువిశాల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా సరే నివసించే లేదా స్థిరపడే హక్కు ప్రతి పౌరునికీ ఉన్నదని, సకల ప్రదేశాలలోను సమస్త పౌరులకూ ఉమ్మడి పౌరస్మృతినే వర్తింపచేయాలన్నది మన రాజ్యాంగ సంకల్పం. అధికరణ 44 ఉద్దేశం అదే. ఎక్కడైనా సరే నివసించి లేదా స్థిరపడి ఒక పౌరస్మృతి లబ్ధిని పొందే హక్కు సమస్త పౌరులకు లభించేందుకు భారత రాజ్య వ్యవస్థ బాధ్యత. పార్లమెంటు చాల వరకు ఈ బాధ్యతను నిర్వహించింది. భారత పౌరులు అందరూ ఒకే కాంట్రాక్టుల చట్టం (లా ఆఫ్ కాంట్రాక్ట్స్ – చట్ట ప్రకారం ఒక ఒప్పందం ఆమోదయోగ్యం కావాలంటే ఆ ఒప్పందం పాటించవలసిన నియమ నిబంధనలను కాంట్రాక్టుల చట్టం నిర్దేశించింది. ఈ నియమ నిబంధనలను పాటించని ఒప్పందాలు చెల్లుబాటు కావు), ఒకే కాల దోష పరిమితి శాసనం (లా ఆఫ్ లిమిటేషన్), ఏ సివిల్ న్యాయస్థానంలోనైనా ఒకే విధమైన విచారణ ప్రక్రియ, పౌరుని సాంఘిక (నేర వ్యవహారాలతో సంబంధం లేని) విషయాలన్నిటికీ ఒకే విధమైన పౌర స్మృతిని అమలుపరచడం ప్రభుత్వ కర్తవ్యం. వివాహం, విడాకులు, వారసత్వం మొదలైన సాంఘిక వ్యవహారాలకు సంబంధించి చట్టాలు తీసుకొచ్చే బాధ్యత, అధికారాలు పార్లమెంటుకు ఉన్నాయి. అయితే ఉత్తరాఖండ్ రాష్ట్రం వివాహం, విడాకులు, వారసత్వం, వారసత్వ సంక్రమణ వ్యవహారాలపై చట్టాన్ని తీసుకువచ్చే ఈ బృహత్తర బాధ్యతను స్వయంగా నిర్వహించడం ఒక దుస్సాహసమే. ఉత్తరాఖండ్ ఈ చట్టాన్ని భారతదేశ పౌరులు అందరికీ వర్తింపచేయగలుగుతుందా? ఇందుకు ఆ రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయా? ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పుట్టిన పౌరుల విషయాన్ని తీసుకున్నా వారు ఉత్తరాఖండ్‌లో నివసించుతున్నంతవరకు మాత్రమే ఆ చట్టాన్ని వర్తింపచేయడం సాధ్యమవుతుంది. ఆ చట్టాన్ని ఇష్టపడని ఏ వ్యక్తి అయినా సరే ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోయి వేరే ప్రాంతంలో స్థిరపడడం ద్వారా ఆ చట్టం నుంచి స్వేచ్ఛ పొందుతాడు. ఉత్తరాఖండ్‌లో నివసించేఒక పురుషుడు, ఒక మహిళ ఆ రాష్ట్రం వెలుపల సంప్రదాయ బద్ధంగా వివాహం చేసుకోగలుగుతారు. వారు ఉత్తరాఖండ్ నుంచి వెళ్లిపోకుండా, వివాహం చేసుకోకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆపలేదు. మరో విషయాన్ని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి. ఉత్తరాఖండ్‌లో జన్మించిన వ్యక్తికి దేశవ్యాప్తంగా తన చట్టం అందుబాటులో ఉంచడం గానీ, వర్తింపచేయడం గానీ చేయలేదు. ఉత్తరాఖండ్లో పుట్టి, వేరే రాష్ట్రంలో నివసిస్తున్న వ్యక్తి అక్కడ వారిని వివాహం చేసుకుని, వేరే వారి పిల్లలను దత్తత తీసుకున్నా, తన వీలునామాను అక్కడ రిజిస్టర్ చేయించినా వాటికి వర్తింపచేయదగిన శాసనం (అప్లికబుల్ లా) ఏది అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉత్తరాఖండ్ చట్టం అమల్లో ఉన్న పార్లమెంటరీ చట్టంతో సంఘర్షిస్తే పార్లమెంటరీ చట్టమే చెల్లుబాటు అవుతుంది. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక



ఉమ్మడి పౌరస్మృతిని తీసుకువచ్చినా దాని వెనుక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్నదనేది స్పష్టం. ఎవరూ కొట్టివేయలేని వాస్తవమిది. ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజల ప్రతిస్పందనలను తెలుసుకునేందుకే ఆ చట్టాన్ని తీసుకువచ్చేలా ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని మోదీ సర్కార్ ప్రోత్సహించిందన్నది స్పష్టాతి స్పష్టం. ఊహించిన విధంగానే ఉత్తరాఖండ్ చట్టం ఒక తీవ్ర చర్చను పురిగొల్పింది. ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ %-%యూసీసీ) పై భావనను పరీక్షించేందుకు సమర్థమైన అధికారాలు ఉన్న రాజ్యాంగ సంస్థ లా కమిషన్. 19వ లా కమిషన్ ఆగస్టు 31, 2018న తన నివేదికలో ఇలా అభిప్రాయపడింది : 'యూసీసీని సమకూర్చే చట్టాలను కాక వివక్షను పాటించే, ప్రోత్సహించే చట్టాలను ప్రధానంగా పరిశీలిస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది ప్రస్తుత దశలో తప్పనిసరీ కాదు, వాంఛనీయమూ కాదు'. మొత్తం మీద ఉత్తరాఖండ్ ప్రభుత్వ లక్ష్యం సమాజ జీవితంలో మారుతున్న విలువలు ఆచారాలు, కట్టుబాట్లకు అనుగుణంగా ప్రగతిశీల, ఉదారవాద చట్టాన్ని తీసుకురావడం కాదని విశదమవుతుంది. కేంద్ర హోం మంత్రి మాటల్లో చెప్పాలంటే 'తిరోగామి మతచట్టాల (పర్సనల్ లాస్)ను తొలగించడమే'నని చెప్పి తీరాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధిక సంఖ్యాక వాదాన్ని (మెజారిటేరియనిజం) దృఢంగా ప్రకటించడమే. ఉత్తరాఖండ్ చట్టంలో మూడు భాగాలు ఉన్నాయి. మొదటి భాగం (సెక్షన్లు 4 నుంచి 48 దాకా) 'వివాహం', 'విడాకులు'కు సంబంధించినదిబీ రెండో భాగం (సెక్షన్లు 49 నుంచి 377 దాకా) 'వారసత్వం'కు సంబంధించినదిబీ మూడో భాగం (సెక్షన్లు 378 నుంచి 389 దాకా) 'సహజీవన సంబంధాలు'కు సంబంధించినదిబీ నాల్గవ భాగం ఇతర అంశాలకు సంబంధించిన వివిధ నిబంధనలు. మొదటి భాగంలోని కొన్ని నిబంధనలు స్వాగతించదగినవి. మారు మనువు, బహు భార్యాత్వాన్ని నిషేధించారు. వివాహ అర్హత వయసు యువతులకు 18, యువకులకు 21 సంవత్సరాలుగా నిర్ణయించారు. వివాహాన్ని తప్పనిసరిగా రిజిస్టర్ చేయించాలి. కొన్ని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమైనవి. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నివసిస్తున్న లేదా వేరే రాష్ట్రంలో జీవిస్తున్న 'రెసిడెంట్ ' (వాస్తవ్యుడు)కు ఈ చట్టం వర్తిస్తుంది. 'వాస్తవ్యుడు'కు చాలా విస్తృత నిర్వచనమిచ్చారు : (1) ఉత్తరాఖండ్‌లో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ శాశ్వత ఉద్యోగిబీ (2) 'కేంద్ర ప్రభుత్వం' అమలుపరుస్తున్న ఏదైనా పథకం లబ్ధిదారు'. ఈ చట్టం ఉత్తరాఖండ్ 'ప్రాదేశిక అధికార పరిధి' (టెర్రిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్) ఉల్లంఘించింది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనలు చర్చనీయాంశాలు. ఉదాహరణకు విడాకులకు సంబంధించిన నిబంధనలు. కొన్ని నిబంధనలు యథా పూర్వస్థితిని సమర్థించేవి. ఒక వ్యక్తి పురుషుడు లేదా మహిళ కావచ్చు. 'వివాహం' అనేది పురుషుడు, మహిళ మధ్య జరగాలి. ఇటువంటి వివాహమే ధర్మ విహితమైనది. కొన్ని నిబంధనలు తిరోగమన పూర్వకమైనవి. కాలానికి అనుగుణంగా లేనివి. కాల దోషం పట్టిన 'దాంపత్య హక్కుల పునఃస్థాపన' (రెస్టిట్యూషన్ ఆఫ్ కాంజుగల్ రైట్స్) యథాతథంగా ఉంచారు. మూడవ భాగం 'సహజీవన సంబంధాలు' గురించి విపులంగా ప్రస్తావించింది. ఇది తిరోగామి పూర్వకమైనదే కాక, రాజ్యాంగ విరుద్ధమైనది కూడా ఇది ఉత్తరాఖండ్ 'వెలుపల' నివసిస్తున్న ఉత్తరాఖండ్ 'వాస్తవ్యులు'కు కూడా వర్తిస్తుందని ఆ చట్టం పేర్కొంది. విరోదాభాసకు ఇదొక స్పష్టమైన ఉదాహరణ. మూడో భాగం అంతా వ్యక్తిగత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, గోప్యత, ఏకాంత హక్కుపై ఎటువంటి మినహాయింపులు లేని దాడి అని చెప్పి తీరాలి. పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం కనుక ఈ భాగాన్ని పూర్తిగా కొట్టివేయాలి. మూడో భాగంలోని నిబం ధనలు (15 నుంచి 19 దాకా) మరింత ఘోరమైనవి. నమ్మండి, నమ్మకపోండి సహజీవనంలో ఉన్న భాగస్వాములకు విధులు, హక్కులను అవి నిర్దేశించాయి! రెండో భాగం 'వారసత్వం'కు సంబంధించినది. ఈ భాగాన్ని మరింత లోతుగా, నిశితంగా విశ్లేషించవలసిన అవసరమున్నది. 'వీలునామా లేని వారసత్వం' విషయంలో 'హిందూ వారసత్వ చట్టం-1956'లోని నిబంధనలను స్వల్ప మార్పులతో ఈ చట్టంలో చేర్చారు. అయితే ఇతర మతాల వారికి చెందిన వారసత్వ చట్టాలలోని సకల నిబంధనలను పూర్తిగా మినహా యించారు. ఈ చట్టం సంపద' (ఎస్టేట్)ను నిర్వచించింది. సమష్టి దాయాదిత్వాన్ని గుర్తించినట్టు కనిపిస్తుంది. దీన్నిబట్టి ఉత్తరాఖండ్ చట్టం పూర్తిగా హిందూ మతస్థుల ఆచారాలకు అనుగుణంగా ఉందని అర్థమవుతుంది. 'వీలునామా ప్రకారం వారసత్వ సంక్రమణ'కు సంబంధించి భారతీయ వారసత్వ చట్టం%-%1925లోని నిబంధనలకు కోర్టుల భాష్యాలను అంగీకరించి, కొత్త చట్టంలో చేర్చారు. ఉత్తరాఖండ్ వెలుపల నివసిస్తున్న ఉత్తరాఖండ్ వాస్తవ్యులకు సైతం ఈ యూసీసీని వర్తింపచేయడమనేది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. చట్టంలోని మాటలు, అంతస్సూచనలను నిశితంగా చూస్తే ఉత్తరాఖండ్ చట్టం అధిక సంఖ్యాకుల అంటే హిందువుల మత చట్టాలనే మన్నించి, హిందూయేతర మతాలవారు అనుసరిస్తున్న మత చట్టాలలోని అంశాలను తోసిపుచ్చిందని విశదమవుతుంది. ఉత్తరాఖండ్ చట్టం పౌరస్మృతుల్లో సంస్కరణలకు బీజాలు నాటిందా? లేక భిన్న మతాల మధ్య సంఘర్షణకు నాంది పలికిందా? కాలమే చెప్పుతుంది. భారత రాజ్యాంగ అధికరణ 44లోని ఉమ్మడి పౌర స్మృతి అనే మాటలకు మాత్రం భారతీయ జనతా పార్టీ బాగా ప్రాధాన్యమిస్తుంది.ఆ అధికరణలోని 'పౌరులు', 'దేశ వ్యాప్తంగా' అనే మాటలను మనం ఉపేక్షించకూడదు. ఉత్తరాఖండ్ ఉమ్మడి పౌరస్మృతిలోని మాటలు, అంతస్సూచనలను నిశితంగా చూస్తే అది అధిక సంఖ్యాకుల అంటే హిందువుల మత చట్టాలనే మన్నించి, హిందూయేతర మతాల వారు అనుసరిస్తున్న మత చట్టాలలోని అంశాలను తోసిపుచ్చిందని అర్థమవుతుంది.

# నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** గుత్తి పట్టణం నందు సిపిఐ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి సహాయ కార్యదర్శి రమేష్ మరియు రూరల్ కార్యదర్శి రాందాస్ పాల్గొని మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు స్థలం మరియు నిర్మాణానికి 1,80000 వేలు ఇవ్వడం జరిగింది. వీటిని మొదటి గా రాష్ట్ర సిపిఐ పార్టీ వ్యతిరేకించి, రాష్ట్రవ్యాప్తంగా( జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల కేంద్రాలలో) నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇల్లు లేని ప్రతి పేదవానికి పట్టణంలో రెండు సెంట్లు స్థలము గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని, నిర్మాణానికి ఐదు లక్షలు రుణాలు ఇవ్వాలని. మరియు ఒక సెంటు జగనన్న స్థలాలను రద్దుచేసి రెండు సెంట్లు ఇవ్వాలని మరియు టెట్కో హౌసెస్ లకు మౌలిక వసతులు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని ,అంశాల పైన ఉద్యమాలు చేయడం జరిగింది. మరి నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడింది . ఇది సిపిఐ పార్టీగా స్వాగతిస్తున్నాం. కానీ అర్హులను గుర్తించడంలో ప్రభుత్వ, ప్రజా ప్రతినిధులు నిస్వార్థంగా పరిశీలన చేయాలని, అందుకు పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలతో ఈ నెల పదో తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అర్హులైన ప్రజలందరూ కూడా గుత్తి సిపిఐ కార్యాలయం కు ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు కూడా పాల్గొనబోతున్నారని నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నజీర్ సిపిఐ నాయకులు షఫీ,%=ా% భాష, వెంకటేశు మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి మమదా నాయకురాలు మబ్బున్ని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట రాముడు మొదలగువారు పాల్గొనడం జరిగింది.




# బిజెపి ప్రభుత్వ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసింది

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యుడు జగ్గిలి రమేష్,సాకే నాగరాజు మాట్లాడుతూ.. ఈరోజు కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. ఏపికి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించింది. ప్రత్యేకహెూదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ ఈఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్,. వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు, రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు. గత బడ్జెట్ లో రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలకుగా గుర్తించినా ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ బడ్జెట్లో వాటి ఊసుకూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలుకేంద్రాన్ని నిలదీయాలి. ఈ దగాకోరు బడ్జెట్ను రాష్ట్ర ప్రజలువ్యతిరేకించాలి. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కార్యవర్గ సభ్యుడు సురేంద్ర,నాయకులు షాబీర్, చంద్ర ఓబులేసు, సూరి,రాము నాయక్, నాగార్జున, ఎర్ర స్వామి, ఎస్ఎఫ్ఐ వెంకీ,కనయ్య తదితరులు పాల్గొన్నారు.




## బాలకృష్ణను కలసిన పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు .



**పాతపట్నం ఫిబ్రవరి 02, ప్రజా జ్యోతి న్యూస్..** హైదరాబాద్ లో తన స్వగృహంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ వివాహానికి విచ్చేయాలని ఆహ్వానం పలికిన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు



**పొందూరు ,ఫిబ్రవరి 2 :** ప్రభుత్వ విద్యను పేద, బడుగు బలహీన వర్గాల వారికి దూరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం సమంజసం కాదని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న తెలిపారు. ఆదివారం పొందూరు మండలం తాడివలస ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 117 జీవోను సవరిస్తున్నామని, లోపాలను గుర్తించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవానికి ప్రభుత్వ బడులు మూసేందుకే మొగ్గు చూపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రాథమికోన్నత పాఠశాలలను మూసేసి, ఫౌండేషన్ పాఠశాలల సంఖ్య పెంచి ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను తగ్గించేందుకు చర్చలు వేగవంతం చేస్తున్నారని తెలిపారు. 20 శాతం ఆదర్శ పాఠశాలలు, 80 శాతం అనాథ పాఠశాలలనే ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక పాఠశాలలను అనుసంధానం చేసి అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. డియస్సీ నోటిఫికేషన్ జారీ చేయకుండా తాత్సారం చేస్తూ లేనిపోని ప్రయోగాలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ పొందూరు మండల బాధ్యులు గండెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షుని హెూదాలో మొదటి సారిగా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు ..



**శ్రీకాకుళం ఫిబ్రవరి 02, ప్రజా జ్యోతి న్యూస్..** భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం మనందరం కూడా పార్టీ కోసం సమయం కేటాయించి, భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లాలో కాషాయపు జెండా ఎగరవేసే అంతవరకు కంకణం కట్టుకొని మరి పని చేయాలని పిలుపునిస్తూ, అదేవిధంగా మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లాలో పెను మార్పులు సంబంధించి అధిక మొత్తంలో పార్టీ తీర్థం తీసుకోబోతున్నారని తెలియజేసారు. అలాగే ప్రతి కార్యకర్త ఇంటిపైన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు సలానా రాఘవరావు , గాంధీ, జాతీయ కౌన్సిల్ మెంబర్ చల్లా వెంకటేశ్వం రావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మనమ్మ , సాదు కిరణ్, లక్ష్మీనారాయణ, పార్టీ కార్యదర్శి ప్రసాద్ బీజేపీ మోర్చా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, జన్నీ పరమేష్, మంగి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం. సిపిఎం.



**పోడూరు /ఆచంట. పిబ్రవరి 2,ప్రజాజ్యోతి న్యూస్.** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మరోసారి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సి.పి.యం మండల కార్యదర్శి పి. మోహనరావు అన్నారు. ఆదివారం స్థానిక సంతమార్కెట్ వద్ద బడ్జెట్ కు వ్యతిరేకంగా నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో మోహనరావు మాట్లాడుతూ పేద,సామాన్యులకు మోసపూరితంగా మాయ మాటలు చెప్పి కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు మూటలు కట్టపెట్టిన మోడీ ప్రభుత్వం తాజా బడ్జెట్ లోనూ అదే పరంపర కొనసాగించిందని మండిపడ్డారు. పేదలు,యువత, రైతులు,మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మాటలు చెప్పారుకానీ వారికిచ్చే కేటాయింపుల్లో భారీగా కోత విధించడం దారుణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ నాయకులు ఎస్.వి.ఎన్ శర్మ,తలుపూరి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి సత్యన్నారాయణ,బండి రంగారావు,తమరాపు దుర్గాప్రసాద్,బద్దే ఇజ్రాయెల్,కమలాకర్ ,విఘ్నేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిధి శిరిశాల రాంబాబు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు



**ఫిబ్రవరి.2 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** అనంతపురం నగరానికి విచ్చేసిన శాప్ కమిటీ చైర్మెన్ అనిమిని రవి నాయుడు మా ప్రియతమ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సమక్షంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శాప్ కమిటీ చైర్మెన్ అనిమిని రవి నాయుడు ని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం ఫిబ్రవరి 02, ప్రజా జ్యోతి న్యూస్..** నందిగాం మండలం పాలవలస గ్రామం లో నూతనం గా నిర్మితమైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గున్న బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు. ఆయనతో పాటు జిల్లా, మండల నాయకులు పాల్గొని దుస్సాలతో సన్మానం చేశారు. అనంతరం హనుమాన్ ఆశీర్వాదాలు తీసుకున్న సందర్భంలో హనుమాన్ భక్తులు సన్మానం చేశారు.

## రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షుడు సిరిపురం.



**కొత్తూరు ఫిబ్రవరి 02, ప్రజా జ్యోతి న్యూస్.** ఈ రోజు కొత్తూరు మండలం పొంటూరు గ్రామం రామాలయ ప్రతిష్టలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనకు దుశాలువా తో సన్మానం చేయడం జరిగింది. రాముల వారి ప్రతిష్ట కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, కొత్తూరు మండల నాయకురాలు దమయంతి , అప్పలనాయుడు, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, తిరుపతిరావు కొత్తూరు మండల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానము లొ తోమీది నుండి ప్రధమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**గుంతకల్ టౌన్ ప్రజాజ్యోతి:** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం లో 9.2.25 నుండి 13.2.25 వరకు ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వానం పత్రిక ఈరోజు చర్లపల్లి గ్రామ సమీపాన లో సేవాగడ్ నందు శ్రీ జగదాంబ మాత అమ్మవారి గ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం జరిగినది మొదటి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అమ్మ వారి ఇవ్వడం పూజలు చేయించి సేవాలాల్ మహారాజును దర్శించడం జరిగినది అనంతరం సేవాలాల్ మహారాజ్ కమిటీ ట్రస్ట్ పెద్దలు కోర్ర జగన్నాథరావు డిజిపి రిటైర్డ్ రవీంద్ర ఠాగూర్ ఎస్పి రిటైర్డ్ కేశవ నాయక్ గుండాల తండా గణపతి నాయక్ కమిటీ సభ్యులందరికీ ఆలయ ప్రధానార్చకులు మారుతి ప్రసాద్ స్వామి మరియు అర్చకులకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ట్రస్ట్ ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశు రాముడు శకుంతలమ్మ దంపతులచే ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగినది అనంతరం పరశురాముడు మాట్లాడుతూ ఆలయం విగ్రహ ప్రతిష్ట రోజు మొదటి ఆహ్వాన పత్రిక జగదాంబ మాతాకీ ఇవ్వడం మరియు మొదటి వార్షికోత్సవం సందర్భంగా మొదటి ఆహ్వాన పత్రిక ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు బంజారా సోదర సోదరీమణులు అందరూ కుటుంబ సమేతాలుగా పాల్గొనాలని అన్నారు దేవస్థానంలో త్రిడి షో ఏర్పాటుచేసి ప్రొజెక్టర్ వీడియో ద్వారా అందరికీ ధర్మ జ్ఞాన బోధనలు స్వామివారి భక్తి గీతాలు ప్రవచనలు ద్వారా దేవస్థానం వచ్చే భక్తులు అందరికీ అందించాలని మంచి సంకల్పంతో చేస్తున్నామన్నారు ప్రథమ వార్షికోత్సవ పురస్కరించుకొని 5 రోజులు హెూమాలు కళ్యాణాలు నవ కలశ విష్ణు సహస్రనామాలు విశేష విశిష్టమైన పూజలు ఉంటాయని అందులో భాగంగా 12.2.25 లక్ష్మీనారాయణ సుదర్శన హెూమం ఉ.12 గం.వరకు సా.4 గం.నుండి5:30. వరకు అనంతరం గరుడ శేష వాహనము పై స్వామి వారి గ్రామోత్సవం రథోత్సవం ఊరేగింపు సన్నాయి మంగళవాయిద్యాలతో జానపద గేయాలు కోలన్న సంస్కృతి కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జరుగును కావున గుంటకల్ కసాపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శంకర్ ఓంశాంతి ప్రసాద్ మురళి ఇబ్రహీం సేవగడ ట్రస్ట్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకుందాం

### సుప్రీమ్ కోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి.రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తులు తీర్మాణం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిరుగార్చేలా సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిరివీర్యం చేసే విధంగా సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సాకే హరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి,ఓపిడిఆర్ నాయకులు జిసి ప్రకాష్,గిరిజన ప్రజా సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్,ఎస్సీ ఎస్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు సాకే బాల పెద్దన్న,ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కే పి రాజు,ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేమన,భూమిపుత్ర ఎడిటర్, అడ్వకేట్ సాకే శ్రీహరి మూర్తి,ధర్మవరం బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ వినయ్, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ జేఏసీ నరేష్ కొడవండ్ల,ఏపీ ఎమ్మార్పీఎస్ కొండపల్లి వన్నూరు స్వామి, ఎరుకుల హక్కుల పోరాట ప్రజా సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కావేటి ఉమామహేశ్వరి,ఉద్యోగ సంఘాల నాయకులు మూర్తి,రాజా రమేష్ పాల్గొని మాట్లాడుతూ..ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టానికి అడ్డంకులు సృష్టించి చట్టాన్ని కనుమరుగు చేయాలని మనువాదుల అంతర్గత కుట్రలు మానుకోవాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ఆత్మ బలిదానాలు పోరాటాలతో సాధించుకున్నదని ఏ ఊరు అడ్డు వచ్చినా చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.ఇప్పటికే మూడు పర్యాయాలు అట్రాసిటీ చట్టంపై సవరణల పేరుతో తూట్లు పొడిచారని దేశవ్యాప్తంగా ఉన్న దళిత,గిరిజనులు నడిరోడ్ల మీద నెత్తురు చిందించి 13 మంది పోలీసుల తూటాలకు బలై అట్రాసిటీ చట్టాన్ని తిరిగి అమలులోకి తెచ్చుకోవడం గొప్ప పోరాట ఫలితమన్నారు.స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన నేటికీ కుల వివక్షత,వెట్టి చాకిరి,బానిసత్వం,మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్న ఆపలేకపోయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కవచంగా ఉన్న అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా లేకుండా చేయాలని కుయుక్తులు పన్నడం సిగ్గుచేటన్నారు.సనాతన ధర్మాన్ని పాటించు తీరుతామని బహిరంగంగానే ప్రగల్భాలు పలుకుతున్న నాయకులకు ఎస్సీ,ఎస్టీల అంటరానితనం గుర్తుకు రాలేదని మండిపడ్డారు.ఇప్పుడు ఏకంగా బహిరంగ ప్రదేశాలలో అందరూ చూస్తుండగానే కులం పేరుతో దూషించి దాడులు చేస్తే తప్ప అట్రాసిటీ వర్తించదని న్యాయస్థానాల ద్వారా వెనకుండి తీర్పులు ఇప్పిస్తున్న వారికి మూల్యం తప్పదని హెచ్చరించారు. నేటికీ గుడికి,బడికి సమాన స్వేచ్ఛ హక్కులకు దూరంగా బతుకులేదుస్తున్న ఎస్సీ,ఎస్టీలపై అంక్షలు పెట్టి అణిచివేయాలని చూసే ఎంతటి వారైన భారత రాజ్యాంగ బద్దంగా పోరాడి విజయం సాధిస్తామన్నారు.సమావేశంలో జేఏసీ నాయకులు రామకృష్ణ, నారాయణ స్వామి,వెంకటేష్, నాగేంద్ర,అది తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను పరామర్శించిన ముదునూరి





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం కిర్లంపూడి గ్రామంలో ముద్రగడ పద్మనాభం నివాసం పై జరిగిన దాడి గురించి తెలుసుకొని ముద్రగడ పద్మనాభంని ముద్రగడ గిరిబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ఎంపీటీసీ 1 జువ్వల బాబులు ఎంపీటీసీ 3 నానీపల్లి చంటి వైస్ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు కోలా తాతబాబు జువ్వల దొరబాబు బొల్లు నాగేశ్వరరావు కిల్లడి బాబ్జి బొల్లు రాజబాబు కోన బాబ్జి బొల్లు సత్తలు తూపాటు బాబ్జి సిద్ధ అప్పలరాజు కోలా సూరిబాబు జువ్వల సత్యనారాయణ గుమ్మడి రామకృష్ణ వార్డు నెంబర్ కుప్పిన శ్రీను వార్డు నెంబర్ దొడ్డిపట్ల శివ దొడ్డిపట్ల కృష్ణ కేసరపు శ్రీను దాడి పుత్రయ వార్డు నెంబర్ గద్దుల శివ వార్డు నెంబర్ కుప్పిన శ్రీను యాళ్ల యేసు జువ్వల ముసలయ్య రాపా అప్పన్న తిమ్మిశెట్టి రాజా మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి

# ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలు





**పోడూరు, ఫిబ్రవరి 2,ప్రజాజ్యోతి న్యూస్.** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ము చిక్కాల లో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నిర్మించిన ఆలయంలో బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీమాన్ మానేపల్లి రామలింగేశ్వర శర్మ ఆశీస్సులతో సంకల్పం, పుణ్యావాచకం దీక్షాధారణ అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి పితాని సత్యనారాయణ అనంత లక్ష్మి ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాదులు నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్టాపన ఆ కల్మష హెూమం, సర్వ దేవతా ప్రార్థన తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏకాదశ వార్షికోత్సవం పురస్కరించుకొని భక్తులచే 108 కరశాలతో సారి స్వామి వారికి సమర్పించారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అనంతలక్ష్మి దంపతులు, పితాని గిరిధర్ గోపాలకృష్ణ పావని దంపతులు, పితాని వెంకట్ సురేష్ నాగ సాహితీ దంపతులు, పితాని భానుచందర్ నాగ స్వాతి దంపతులు ప్రత్యేక పూజలు అభిషేకాదులు నిర్వహించారు, కలియుగ వరుడు శ్రీ మాదకిలాండా కోటి బ్రహ్మండనాయకుని పరిపూర్ణ అనుగ్రహం కొరకు పూజలు నిర్వహించారు. సాయంత్రం హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాలయం కృష్ణలయం విగ్రహ ప్రతిష్ట



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామం మల్లవరం సెంటర్లో బూదాతలు ఆలయ నిర్మాణదాతలు అయినటువంటి శీరం సుబ్బారావు కనకరత్నం దంపతుల చేతుల మీదుగా రామాలయం కృష్ణాలయం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం జరుగుచున్నది ఈ యొక్క కార్యక్రమానికి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పుంగనూరు పులి బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు మన చేబ్రోలు గ్రామానికి కావున యావన్మంది ప్రజానీకం కాకినాడ జిల్లా బీసీవై పార్టీ నాయకులు ఆర్సివై అభిమానులు చేబ్రోలు గ్రామ ప్రజానీకం అందరూ పాల్గొంటారని మన రామచంద్ర యాదవ్ కి ఘనమైన స్వాగతం పలకాలని శీరం శ్రీను తెలియజేశారు

## సీఎం చంద్రబాబుకు ఎంపికేశినేని శివనాథ్ స్వాగతం



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** ఢిల్లీ : ఎన్డీయే భాగస్వామిగా బిజెపి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఢిల్లీ విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ ఘనస్వాగతం పలికారు. ఆదివారం హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపి గంటి హరీష్ మాధుర్ బాలయోగి, బస్తిపాటి నాగరాజు, రాజ్యసభ ఎంపి సానా సతీష్ లతో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం పలికారు. ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు బిజెపి అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేశారు

# ముగిసిన సాయుధ పోలీసు బలగాల డి మొబలైజేషన్ కార్యక్రమం





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ బలగాల సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ తెలిపారు. ఫిబ్రవరి 2న ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన "డీ మొబలైజేషన్" ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ మరియు బ్యాండ్ ను చాలా చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో సాయుధ బలగాలు ఉన్నాయని. ఏఆర్ సిబ్బందికి విధులలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 20 వ తారీకు నుండి ఫిబ్రవరి 2 వ తారీకు వరకు ప్రతి ప్లేటున్ లో 40 మంది చొప్పున 8 ప్లేటున్ లతో మొబిలైజేషన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. మొబలైజేషన్ కార్యక్రమంలో వృత్తి నైపుణ్యాల పెంపునకు ఇన్/అవుట్ డోర్ క్లాస్ లు సర్వీస్ రూల్స్, అత్యాధునిక ఆయుధాలను ఎలా ఉపయోగించాలి, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్ విఐపి ఎస్కార్ట్స్ పిఎస్ ఓ బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్త్, మోటార్ వెహికల్ డ్యూటీలు తదితర అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా సిబ్బంది మంచి తర్ఫీదు పొందారని తెలిపారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని అదుపు చేయడానికి వెంటనే అక్కడికి సాయుధ బలగాలను పంపిస్తుంటామన్నారు ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమం కొరకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు సిబ్బంది ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తూ అక్టోబర్ నెలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి సుమారు 400 మంది వరకు పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు అదేవిధంగా మొబిలైజేషన్ లో భాగంగా సుమారు 300 మంది ఏఆర్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెల చివరి శుక్రవారం గ్రీవెన్స్ డే గా నిర్వహిస్తున్నామన్నారు. సిబ్బందిలో ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు సబ్సిడీ తో కూడిన వస్తుసరుకులు పొందుటకు పోలీస్ వెల్ఫేర్ క్యాంటిన్ ను షాపింగ్ కాంప్లెక్స్ ను రాబోయే రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు సాధారణ బందోబస్తు విధుల నుండి శాంతిభద్రతల సమస్యల వరకు ఏ ఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు మారుతున్న కాలానుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు సమర్థవంతమైన విధుల నిర్వహణ కోసం శారీరక ధృడత్వానికి అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వృత్తి వ్యక్తిగత క్రమశిక్షణను పాటించడంలో జిల్లా ఏఆర్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు సిసిఎస్ డీఎస్పీ – జగదీష్ నాయక్, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్ ఆర్ ఎస్సై లు ఇతర అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్సాహంగా ఆక్వా డెవిల్స్ ఈత పోటీలు



**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అమరావతి ఫెస్టివల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణా నదిలో ఆదివారం నిర్వహించిన ఈత పోటీలకు మంచి స్పందన లభించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి స్విమ్మర్స్ ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు , పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , డాక్టర్ కామినేని పట్టాభి రామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దుర్గా ఘాట్ నుంచి లోటస్ ఫుడ్ ప్లాజా వరకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరాన్ని క్రీడాకారులు స్విమ్ చేశారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. సుమారు 600 మంది స్విమ్మర్స్ ఈ పోటీల్లో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. 11 ఏళ్ల నుంచి 80 ఏళ్ల వయసున్న వాళ్లు సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు.25 యేళ్ళ నుంచి కృష్ణా నది క్రాసింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ కామినేని పట్టాభి రామయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగపూడి వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సెక్రటరీ నరసరాజు, యుగంధర్, ఎన్డీయే కూటమి నేతలు ఆకుల శ్రీనివాస్ కుమార్, ఉమామహేశ్వరరెడ్డి, బేవర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర బంగారం.. భారీగా పతనం

ఖమ్మం

బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు గంటగంటకూ జెట్ స్పీడ్‌తో పెరుగుతుంటే.. ఖమ్మం మార్కెట్‌లో మాత్రం ఎర్రబంగారం(తేజా మిర్చి) ధర రోజురోజుకూ పతనమవుతున్నది. పంట చేతికి వచ్చే సీజన్ కావడంతో గడిచిన వారంరోజుల నుంచి రికార్డు స్థాయిలో రైతులు మార్కెట్‌కు పంటను తీసుకొస్తున్నారు. జిల్లా రైతాంగంతోపాటు పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నుంచి సైతం రైతులు పంటను తెస్తున్నారు. గత ఏడాది మార్కెట్‌లో మిర్చికి రికార్డు స్థాయి ధర పలకడంతో రైతులు ఈ ఏడాది భారీగా సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చేసరికి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావమో, ఖమ్మం ఏఎంసీ మార్కెట్ మాయాజాలమో తెలియదు కానీ పదిరోజుల నుంచి వరుసగా ధర తగ్గుకుంటూ వస్తున్నది. గత ఏడాది తాలు రకం పంటకు ఇదే మార్కెట్‌లో క్వింటాల్ రూ.14 వేల వరకు పలికింది. కానీ ఈ ఏడాది సీన్ రివర్సు అయ్యి ప్రస్తుతం ఇదే మార్కెట్‌లో జెండాపాటలో నాణ్యమైన పంటకు గరిష్ఠ ధర క్వింటాల్ రూ.14 వేలకు చేరి రైతులను మరింత ఆందోళనకు గురిచేసింది.

గురువారం ఉదయం జెండాపాట సమయానికి రైతులు రికార్డుస్థాయిలో 50 వేల బస్తాలను యార్డుకు తీసుకరావడంతో మిర్చియార్డు ఎర్రబంగారంతో కళకళలాడింది. కొద్దిసేపటికే జెండాపాట తరువాత ఎర్రబంగారం సాగు చేసిన రైతుల ముఖాలు వాడిపోయాయి. మిర్చిపంట అంటేనే పెట్టుబడులు అధికంగా ఉంటుంది. మిర్చినారుకు గాని, సొంతంగా మిర్చి సీడ్ తీసుకున్న రైతులకు ఇతర విత్తనాల కంటే అధిక ధర చెల్లిస్తుంటారు. ఇకపోతే రెండు, మూడు రోజులకు ఒకసారి పురుగు మందులు పిచికారీ చేస్తే కానీ పంట చేతికి వచ్చే అవకాశం ఉండదు. ఇలా కంట్లో ఒత్తులు పెట్టుకొని పంటను సాగు చేసిన రైతులు మార్కెట్‌లో పలుకుతున్న ధరను చూసి తీవ్ర



ఆందోళనకు గురవుతున్నారు.

**ప్రత్యామ్నాయ చర్యలేవీ?**

ఈ సంవత్సరం మిర్చి సాగు చేసిన రైతులకు పంట మంచి దిగుబడి వస్తున్నది. చీడపీడల బెడద, వైరస్ ప్రభావం పెద్దగా లేకపోవడంతో ఆరంభంలోనే మార్కెట్‌కు నిత్యం 40 నుంచి 50 వేల బస్తాలు తీసుకొస్తున్నారు. అయితే కనిష్ఠ స్థాయికి ధరలు పడిపోతుండడంతో అన్నదాతలు దిగాలు చెందుతున్నారు. ఎగుమతిదారులు మిలాఖత్ కావడంతోనే ధరలు పడిపోతున్నాయని స్థానిక మిర్చి ఖరీదుదారులు పేర్కొంటున్నారు. అయితే ఇలాంటి ప్రత్యామ్నాయ పరిస్థితిలో మార్కెట్ పాలకవర్గం క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. మార్కెట్లో మిర్చి ధరలు పడిపోయిన ప్రతిసారి రైతుబంధు పథకం ద్వారా గత పాలకవర్గాలు రైతులకు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నారు. ప్రస్తుత పరిస్థితిలో రైతులు పంటను కోల్డ్ స్టోరేజీలలో నిల్వ పెట్టుకోవాలంటే మార్కెట్ ఆదాయ నిధుల నుంచి వడ్డీలేని రుణాలు ఇస్తామని హామీ ఇవ్వాల్సి ఉంటుంది. ధర పెరిగిన తరువాత తిరిగి అమ్ముకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. దీనికితోడు ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, సీరోలు మండలాల పరిధిలో ఉన్న చైనా మిర్చి నుంచి నూనె తీసే చైనా కంపెనీలు పక్షంరోజుల ముందుగా ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటే మార్కెట్లో పోటీతత్వం పెరిగి ధర పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మిర్చి ధర మరింత పడిపోకముందే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందా? లేదా? అనేది వేచిచూడాలి.

# లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

జహీరాబాద్

ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకనడప్పు సద్దిగట్టు కొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది.

**డప్పుల దాతలు**

కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్ ),ప్రవీణ్ కుమార్ లింగాయత్,బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, బెన్నీ లు ఇట్టి కార్యక్రమంలో రాం చందర్ యం ఇ ఎఫ్ అధ్యక్షులు. ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎం రత్నం ఎంజేఫ్ జిల్లా నాయకులు,పద్మారావు యం



ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి, కోహిర్, ఝరాసంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు,బి రవికుమార్, మైకల్,టింకు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, సుదీష్ కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్, దాస్, రాజేందర్, బబ్లు, బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్ధన్, విల్సన్, రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో

# వసంత పంచమి వేడుకలు

జహీరాబాద్

నియోజకవర్గ పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశా లలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షటబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివాచార్య మహా స్వామి విచ్చే శారు. ముఖ్యవక్తగా మహేష్ స్వామి ప్రముఖ లెక్చరర్ విచ్చేసి వసంత పంచమి యొక్క విశిష్టత తెలియజేస్తూ జీవితంలో మొట్టమొదటిసారి బుడిబుడి అడుగులతో పాఠశాలకు విచ్చేస్తున్నటు వంటి వారికి అక్షర శ్రీకారం చేస్తున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల 16 మందితో ప్రారంభమై నేడు 400 మంది పై చిలుకలు విద్యార్థులు ఉండడం మాణిక్ ప్రభు పాఠశాల సంస్కారం సంస్కృతి ప్రతిభంబిస్తూ విద్యను అందించడం చాలా అభినందనీయమని అన్నారు. అలాగే శివయోగి శివాచార్య మహా స్వామి మాట్లాడుతూ మాఘమాసం పెడుతూనే వచ్చే తొలి పండుగ వసంత పంచమి. వసంత ఋతువు ఆరంభంలో వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధనకు శ్రేష్ట మైనది. సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యా వంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు. అని తెలియజేస్తూ మాణిక్ ప్రభు పాఠశాల ఇంతఘనంగా నిర్ణయించి నటువంటి అక్షరాభ్యాస కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సోమా అనిల్ పలకలను బహూకరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేడు పాఠశాలలో అక్షరా భ్యాస కార్యక్రమానికి సుమారుగా 100 మంది చేత అక్షర శ్రీకర కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ ఉపాధ్యాయ బృందం పోషకులు తదితరులు పాల్గొన్నారు.




## ముద్రగడ పద్మనాభం ఇంటి మీద జరిగిన దాడిని ఖండించిన తుమ్మలపల్లి రమేష్

గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 2 :** కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామం లో ఆదివారం ఉదయం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసం వద్ద జరిగిన సంఘటన ను జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఖండించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పద్మనాభం ఇంటి వద్ద ఇలాంటి ఘటన జరగడం బాధ కారమనీ దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ సంఘటన కు తమ పార్టీ కి సంబంధం లేదన్నారు. ఆ వ్యక్తి కి గత 6 నెలల నుంచి మతి స్థిమితం లేదని, 6 నెలల నుంచి కూడా తన కుటుంబ సభ్యులపై దాడులు చేయడం జరుగుతుందన్నారు. దీనిపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జనసేన పార్టీ అధినాయకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కానీ మాకు గాని ముద్రగడ పద్మనాభం అంటే గౌరవం అని అన్నారు

## మెడికల్ క్యాంపులు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందలేని వారికి కూడా అందుతుంది



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద గల అంజుమాన్ కాంప్లెక్స్ ప్రాంగణంలో బిగ్ టీవీ, ది అంజుమా ఏ ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం వలన పట్టణాల్లో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించవచ్చు అని చెప్పారు ఇలాంటి మెడికల్ క్యాంపులు కూటమి ప్రభుత్వం కూడా అందుబాటులోకి తెస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు స్టేట్ మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్ అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీం జానీ మరియు అంజుమాన్ కమిటీ సభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న జనసేన సమన్వయకర్త





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పట్టణం, పాత బస్టాండ్ వద్ద గల మసీదులో బిగ్ టీవీ,అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ శివన్నారాయ ఈ సందర్భంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం వల్ల అనేకమందికి వైద్య సదుపాయాలు అందుతాయని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అనేక మెడికల్ క్యాంపులు బిగ్ టివి మరియు మానవ సేవ సంస్థ నిర్వహించాలని కోరారు అదేవిధంగా కుటమి ప్రభుత్వం పేదలకి వైద్య సదుపాయాలు అందించడంలో ముందు ఉంటుందని తెలియజేసారు ఈకార్యక్రమానికి బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస్ అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీం జానీ చాపల వెంకటేశ్వర్లు లీగల్ సెల్ భాషా మరియు అంజుమాన్ కమిటీ సభ్యులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మోమిన్ పేట్‌లో సిసి రోడ్లకు మహార్దశ

మోమిన్‌పేట్

అభివృద్ధి దిశలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో శాసనస భాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ నుండి కప్పల కుంట వరకు సిసి రోడ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోదిన్ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినంక మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత కరెంటు 500 కే వంట గ్యాస్ రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మేనిఫెస్టో ఇచ్చిన హామీ నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆయన కొనియాడారు అనేక రకాల అభివృద్ధి కి కృషి చేస్తుందని ఆయన అన్నారు

# వద్దే ఓబన్న స్ఫూర్తితో యువత కదలాలి






పేరూరులో వద్దే ఓబన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పరిటాల సునీత

వడ్డెర్లకు మొదటి నుంచి ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీనే

ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించింది కూడా ఈ ప్రభుత్వమే

**అనంతపురం ఫిబ్రవరి 2:** వద్దే ఓబన్న స్ఫూర్తితో నేటి యువత కథలాలని ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని(బ్రిటిష్ వారి ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రేనాటి యోధుడు వద్దే ఓబన్న అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరులో తొలి స్వతంత్ర సమరయోధుడు వద్దే ఓబన్న విగ్రహావిష్కరణ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు వడ్డెర కులస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ఊరేగింపు చేపట్టారు. వడ్డెర మహిళలతో పాటు ఎమ్మెల్యే సునీత కూడా కళశం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ తర్వాత రేనాటి యోధుడు వద్దే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహం వద్ద శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడుగా పేరుగాంచిన వద్దే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ.. రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పని చేశారన్నారు. బ్రిటీష్ వారితో జరిపిన పోరాటంలో 39ఏళ్ల వయసులోనే వీర మరణం పొందారన్నారు. ఇంతటి గొప్ప నాయకత్వ, పోరాట పటిమ ఉన్న వద్దే ఓబన్న గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నేటితరం యువత ఇలాంటి గొప్ప వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇలాంటి స్వాతంత్ర సమరయోధుని విగ్రహాన్ని పేరూరులో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విగ్రహ ఏర్పాటులో దాతలను, నిర్వాహకులను ఆమె అభినందిచారు. వడ్డెర్లకు మొదటి నుంచి రాజకీయ ప్రధాన్యం కల్పించింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. వద్దే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది ఈ ప్రభుత్వమేనన్నారు. వడ్డెర్లు రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు....

# శ్రీకాకుళంలో 5000 మందితో సూర్య నమస్కారాలు





- ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాం
- ప్రజలు ఉత్సవాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
-శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**(శ్రీకాకుళం) ఫిబ్రవరి 2:** శ్రీకాకుళం జిల్లాలోనిఅరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలను పురస్కరించుకొని 80 అడుగుల రోడ్డులో నిర్వహించిన సూర్య నమస్కార కార్యక్రమం అద్భుతం... అపురూపమని ఎమ్మెల్యే గుండు శంకర్ కొనియాడారు. రథసప్తమి సందర్భంగా ఆదివారం ఉదయం 80 వ రోడ్లు సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ విలేకరులతో మాట్లాడుతూ రథసప్తమిని రాష్ట్ర పండుగ చంద్రబాబు నాయుడు అంగీకరించడం గొప్ప విషయం అన్నారు. వెంటనే ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ఉత్తర్వులు తీసుకురావడంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడుల కృషి మరువలేనిది అన్నారు. రథసప్తమి ఉత్సవాల సందర్భంగా హెలికాప్టర్ టూరిజంను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించుకునే ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడులు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారని వారి ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసినట్లు వివరించారు.

## బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్..

పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపైనా జారీ

తప్పుడు ప్రకటనల కేసులో కోర్టు ఆదేశాలు

ఈ నెల 15న మరోసారి కేసు విచారించనున్న కేరళ కోర్టు




ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ పైనా వారెంట్ ఇష్యూ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి కేరళ డ్రగ్ ఇన్ స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రాందేవ్ కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. అయితే, శనివారం జరిగిన విచారణకు వారిద్దరూ హాజరుకాలేదు. దీంతో వారిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసును ఫిబ్రవరి 15న విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో విడుదల చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్ ను రద్దు చేసింది.

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారిని కలిసిన టౌన్ బ్యాంక్ నూతన పాలక వర్గం

- 7వ తేదీ ప్రమాణస్వీకారంకు ఎమ్మెల్యే గారిని ఆహ్వానించిన పాలకవర్గం



ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్, సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 7వ తేదీ టౌన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నూతన టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండ నర్సప్ప, డైరెక్టర్లు రవికుమార్, నవీన్ కుమార్, మహబూబ్ బాషా, షాలేము, నరసింహులు, గిరి, వాల్మీకి రాజు, వెంకటేశ్వర రెడ్డి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసహాయం!



**ధర్మవరం ఫిబ్రవరి 2:** బీసీ సంక్షేమ సంఘం ధర్మవరం పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్ ఆధ్వర్యంలో 29 వ వార్డు డిఎల్ఆర్ కాలనీ నందు మహిళ పుల్ల నాగరత్నమ్మ అనారోగ్యముతో చనిపోవడం జరిగినది. ఆ విషయం బీసీ సంక్షేమ సంఘానికి తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ సంఘం సభ్యులు అందరూ కలిసి ఆమెకు నివాళులర్పించి బీసీ సంక్షేమ సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జంగం అన్న బిటి కొండయ్య గిరక నాగేంద్ర లింగమయ్య సత్యమన్న బీసీ మల్లన్న బెల్లం తిరుపాల్ రోధం సత్యనారాయణ ఈశ్వరయ్య పోతులయ్య నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మాదిగలు ఛలో హైదరాబాద్ పోస్టర్ విడుదల!



**ధర్మవరం ఫిబ్రవరి 2:** నెల 7 వ తేదీన హైదరాబాద్ లో జరగబోవు (వేల గొంతులు - లక్ష డప్పులు) కార్యక్రమానికి మాదిగలు, అందరు కలిసి విజయవంతం చేయాలని హలో మాదిగ చలో హైదరాబాద్ అనే నినాదంతో ధర్మవరం పట్టణం డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మేకల బాలకృష్ణ,కే.శ్రీ నివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న వైయస్సార్‌సీపీ "ఫీజు పోరు"

విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలి

మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపు



**పుట్టపర్తి ఫిబ్రవరి 2 :** రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఫిబ్రవరి 5వ తారీఖున ఫీజు పోరు ధర్నాకు పెద్ద ఎత్తున విద్యార్థులు వైసిపి శ్రేణులు తరలిరావాలని మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ఫిబ్రవరి 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ , నియోజకవర్గ ఇంచార్జ్ దీపికమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వైయస్ఆర్సీపీ ఆందోళన.. ఇప్పటి వరకు రూ3,900 కోట్ల ఫీజులు, స్కాలర్‌షిప్స్ బకాయి ఫీజులు చెల్లించక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు విద్యార్థులను నానా ఇక్కట్లకు గురి చేస్తున్న విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం దీన్ని వైయస్సార్‌సిపి ఏ మాత్రం సహించబోదు. పిల్లలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాడుతుందని ఉషమ్మ, దీపికమ్మ అన్నారు.. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

ప్రజాదర్బార్ లో వినతులను స్వీకరించిన మంత్రి ..!!!

రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశం



**ఉరవకొండ, ఫిబ్రవరి 02 :** ఉరవకొండ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లోప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చూపాలని జాగ్రత్తగా ప్రజలకు మంచి చేసే విధంగా అధికారులు వ్యవహరించాలని రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు ఆదేశించారు- ఉరవకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉరవకొండ నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతులను అందించారు. వాటిని పరిశీలించి, పరిష్కారానికి చొరవ చూపుతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## సర్వవిద్యాలకు ఆధారం వాగ్దేవే

శ్రీ చైతన్య పాఠశాలలో భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సుబ్బారెడ్డి ఏ.జి.యం




**అనంతపురం ఫిబ్రవరి 02:** వసంత పంచమి పురస్కరించుకుని కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన పూజ కార్యమనికి ముఖ్యఅతిథిగా సుబ్బారెడ్డి ఏజియం హాజరయ్యారు శ్రీ గణపతి, లక్ష్మి, సరస్వతి పూజలు శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్వవిద్యాలకు ఆధారం వాగ్దేవే కనుక మాఘమాసములో వచ్చే పంచమి రోజున మనము సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నాము మాఘమాసం పంచమి రోజు చిన్నారులకు అక్షరాభ్యాసం చేసినట్లయితే మంచి ఉన్నత విద్యావంతులు అవుతారని అందుకే ఈ రోజు చాలామంది పిల్లలకి అక్షరాభ్యాసం కూడా చేయిస్తారని ఇది ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో ఎక్కువగా పాటిస్తారని ఈ రోజున అన్నప్రాసనకి అక్షరాభ్యాసానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారని తెలిపారు పాఠశాల ఆవరణలో సుబ్బారెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ తబస్సుం, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఇర్షాద్, ఏవో గోపాల్, డీన్లు సిరాజుద్దీన్, అప్పలనాయుడు, ప్రైమరీ భారతి, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ తదితరులు హాజరయ్యారు

# వికసిత భారత్ కాదు! వికటిత భారత్

**బడ్జెట్ పద్దు లలో విద్య కు, వైద్యం కు, పేదరిక నిర్మూలన ఎలా జరుగుతుంది.**

**ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలి**

**రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు**

**డా. పోతుల నాగరాజు.**

**అనంతపురం ఫిబ్రవరి 2:** కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్ 50లక్షల కోట్ల కు పైన 140 కోట్ల పైబడి ఉన్న దేశ జనాభా అభివృద్ధి కి సంక్షేమకోసం, దేశ రక్షణ కోసం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం, విద్యా, వైద్యం అభివృద్ధి జరగాలి. అని కేంద్ర ప్రభుత్వం అనుకోలేదని అందుకు ఈ బడ్జెట్ ఏ సాక్ష్యం అని పోతుల నాగరాజు అన్నారు. కానీ పేదరిక నిర్మూలన, విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు కేటాయించిన పద్దు లొ ఎలా అభివృద్ధి జరుగుతుందో ఆర్థిక మంత్రి గారు చెప్పాలి. ఒదుకంటె దేశంలో ఇప్పటికే విద్య ప్రవేట్, కార్పొరేట్ చేతులలోకి వెళ్లి వేల కోట్ల రూపాయలు వ్యాపారం జరుగుతుంది. ప్రభుత్వం విద్యా సంస్థ లలో 85% టీచింగ్ పోస్ట్ లు కాళీగా ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలని ప్రభుత్వం కు లేదు. ఎందుకంటె ఇప్పుడు కేటాయించిన పద్దు ప్రకారం ఇప్పుడు పనిచేస్తున్న సిబ్బంది కి వేతనాల కు, మౌలిక వసతుల కల్పన మాత్రమే సరిపోతుంది. ఇక పరిశోధనలకు గాని, నియామాకాలకు గాని నిధులు ఎక్కడ? అని పోతుల నాగరాజు ప్రశ్నించారు. అదే విధంగా వైద్యం ఈరోజు దేశంలో సరైన వైద్య సేవలు సకాలంలో అందక అనేక మంది అకాల మరణాలు జరుగుతున్నాయ్. ఇక్కడ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోతాయి, ఇక వ్యవసాయ రంగం గిట్టుబాటు ధరకు నిధులు ఎక్కడ? కేటాయించిన నిధులు కంపెనీల సబ్సిడీ లకు మాత్రమే సరిపోతుంది. ఉపాధి హామీ పథకం ను వ్యవసాయ రంగం కు అనుసంధానం చేసి, పంటలకు గిట్టుబాటు ధరలు, గిండ్డంగు ల ఏర్పాటు కు నిధులను, కల్తీ విత్తనాలు, ఎరువుల, పురుగు మందులను అరికట్టి మంచి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా కు చర్యలు ఎక్కడ వాటికి నిధులు ఎక్కడ ఇలాంటి సమస్య లు ఉంటే వికసించే భారత్ ఎలా అవుతుంది. ఈ సమస్య లతో దేశం వికటించటం జరుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు అందుకే ఈ బడ్జెట్ ఎక్కువ అన్ని పద్దు లను చుస్తే కార్పొరేట్ లకు మేలు చేసే విదంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీ లు ఎక్కడ నెరవేరేయో చెప్పాలి. విభజన ఆంధ్రప్రదేశ్



కు నిధులు ఎక్కడ వీటికి సమాధానం చెప్పండి అని పోతుల నాగరాజు నిలదీశారు.

# విద్యతోనే బీసీల అభ్యున్నతి





**బీసీల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**మంగళగిరి : ఫిబ్రవరి 2:** గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అనేక పథకాలను ప్రవేశపెట్టి బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితమ్మ అన్నారు. విద్యతోనే బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ను మంగళగిరిలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ సంక్షేమ శాఖను అప్పగించి, సీఎం చంద్రబాబునాయుడు తనపై గురుతర బాధ్యతలు పెట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు విద్యలోనూ బీసీ బిడ్డలు రాణించాలని, ఆనాడే పాలించే స్థాయికి చేరుకోగలమన్నారు. వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చెప్పలేపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ



కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయకులు కేసన శంకరరావు, బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు

# అనంతలో ఆకట్టుకున్న 10 కే రన్






**వీ వైబ్ 10కే రన్ లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**10కే రన్ లో శాప్ ఛైర్మన్ రవినాయుడు, అహుడా ఛైర్మన్ వరణ్**

**జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తాం.. శాప్ ఛైర్మన్ రవినాయుడు**

**డ్రగ్స్ నిర్మూలనపై పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.. అహుడా ఛైర్మెన్ టీసీ వరుణ్**

**అనంతపురం ఫిబ్రవరి 2:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఆదివారం ఉదయం యువకులు, విద్యార్థులు 10కేరంలో నగరంలో సందడి చేశారు 10కేరంతో అనంతపురం నగరంలో సందడి వాతావరణం నెలకొనే ఉంది క్రీడాకారులు క్రీడా బహుమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారుగతంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా కట్టడి చేశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సే నో టూ డ్రగ్స్ నినాదంతో అనంతపురం కోసం పరుగు పేరుతో ఆదివారం నగరంలో 10కే రన్ నిర్వహించారు. వీ వైబ్ అధినేత్రి రాధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ ఛైర్మన్ రవినాయుడు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ లు హాజరయ్యారు. కలెక్టరేట్ వద్ద ఈ రన్ ను శాప్ ఛైర్మెన్ రవినాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి, టీసీ వరుణ్ ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందంతో వందల సంఖ్యలో యువత ఈ రన్ లో పాల్గొన్నారు. సే నోటూ డ్రగ్స్ నినాదాలు చేస్తూ ఈ పరుగు సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ కళాశాలలో చూసినా డ్రగ్స్ దొరికేదని రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిని పూర్తిగా అరికట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పోలీసులు ఈగల్ టీం పేరుతో గంజాయి ముఠాలను దేగలా వెంటాడుతున్నారన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అనంతపురంలో డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించాలన్నారు. డ్రగ్స్, గంజాయి కట్టడికి అనంతపురం యువత పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు క్రీడలు దోహదపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లాను క్రీడా హబ్ గా మారుస్తామని రవినాయుడు అన్నారు. డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్న వీ వైబ్ నిర్వాహకుల సేవలు అభినందనీయని గంజాయి కట్టడికి అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కృషి చేస్తుందని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా డ్రగ్స్ నియంత్రణ పై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో నార్కో టీం సభ్యులు, వి వైబ్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుయువత నగర ప్రధాన కార్యదర్శి బొమ్మినేని శివ, తెలుగు మహిళ నాయకురాళ్ళు చరిత, మంజుల, తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్ ఓబుల నాయుడు, బెస్త అంజి, జయరాం నాయక్, పోతులయ్య, వేలూరు మారుతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



**అనంతపురం ఫిబ్రవరి 2:** శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జగన్నాథ రావు గారు ఐపీఎస్ రిటైర్డ్ అడిషనల్ డీజీ మరియు కేశవ నాయక్ ట్రస్టు ఉపాధ్యక్షులు వారిని అనంతపురం కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి సేవాగడ్ లో 13,14,15 తేదీలలో జరగనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గురించి చర్చించిన అనంతరం వారిని శాలువాతో సత్కరించిన ఆంజనేయులు నాయక్ AIBSS రాష్ట్ర అధ్యక్షులు, M .శివశంకర్ నాయక్ GVSS రాష్ట్ర అధ్యక్షులు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, లాయర్ విశ్వనాథ నాయక్ పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ కమిషనర్ ప్రమాణ స్వీకారం





**తిరుమల ఫిబ్రవరి 2:** టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫీషియో సభ్యునిగా దేవాదాయ శాఖ కమిషనర్ (ఎఫ్ఏసీ) కె.రామచంద్రమోహన్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కె.రామచంద్రమోహన్ కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో 3వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- : ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అనంతపురం, ఫిబ్రవరి 02 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోఈనెల 03వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐక్యత తో చేనేత సమస్యలు పరిష్కారం!

**ధర్మవరం చేనేత నాయకులు.**

**ధర్మవరం ఫిబ్రవరి 2:** ఐక్యత తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ధర్మవరం చేనేత




నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఏర్పాటుచేసిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సమావేశంలో వారు పలు విషయాల పై చర్చించారు. అనంతరం ధర్మవరం చేనేత నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మన సమస్యలు పరిష్కారం కావని, రాజకీయాలకు అతీతంగా అందరం ఐక్యమత్యంతో సమస్యను పరిష్కరించుకునే దిశలో ముందడుగు వేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి చేనేత సమస్యలను పరిష్కరించే దిశలో నిరంతర ప్రక్రియగా పోరాడినప్పుడే సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇటీవలే ధర్మవరంలో చేనేత వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించడానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాదు రాజకీయాలు కతీతంగా సన్మానించడం జరిగిందని, ఆ సభలోనే కేవలం చేనేత వ్యాపారస్తుల, చేనేత సమస్యలపై ఐక్యంగా ఉంటూ ఏపీలోని ప్రతి జిల్లాలో కూడా సమస్యలపై పోరాడు పోరాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. చేనేతల వృత్తిలో మనము ఉన్నాము కాబట్టి మన సమస్యలను మనం పరిష్కరించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని, ప్రభుత్వ సహాయాన్ని పొందినప్పుడే అందరికీ న్యాయం తో పాటు జీవనాధారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పరిసే సుధాకర్, గడ్డం శ్రీనివాసులు, గుద్దిటి రాము, శ్రీ మతి ఎస్.జయశ్రీ, గిర్రాజు రవి, గుండా పుల్లయ్య, బీరే శ్రీనివాసులు, నీలూరి శ్రీనివాసులు, చెలిమి శివరాం, ఉడుగుండ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

# వైట్ రైస్ ఎక్కువగా తింటున్నారా?



ఒకప్పుడు మన పూర్వీకులు సహజమైన ఆహారాలను ఎక్కువగా తీసుకునేవారు. కానీ ఇప్పుడు ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా వైట్ రైస్ తినేవారి సంఖ్య అయితే బాగా పెరిగిపోయింది. అయితే వైట్ రైస్ ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పూర్వకాలంలో మన పూర్వీకులు సహజమైన ఆహారాలను ఎక్కువగా తీసుకునేవారు. అయితే ప్రస్తుతం ఆహారపు అలవాట్లు మారిపోయాయి. ముఖ్యంగా వైట్ రైస్ తినే వారి సంఖ్య పెరిగిపోయింది. కానీ వైట్ రైస్ ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న బ్రౌన్ రైస్ ను తినమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ బ్రౌన్ రైస్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి గుండె సమస్యలను అరికడుతుంది. అలాగే రక్త ప్రసరణను మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంది. గుండె సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ ఆహారం తీసుకోవడం తగ్గి బరువు నియంత్రణలో ఉంటుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల అధిక బరువుతో బాధపడే వారికి ఇది ఎంతో మంచిది. డయాబెటిస్ ఉన్నవారు బ్రౌన్ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతాయి. ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. మలబద్ధకం, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో మాంగనీస్ అధికంగా ఉండటంతో ఎముకల బలాన్ని పెంచుతుంది. దీని వల్ల వృద్ధాప్యంలో ఎముకల బలహీనత సమస్యలు తగ్గుతాయి. బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనదే అయినా కొంతమందికి అధిక ఫైబర్ వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యలు రావొచ్చు. అలాంటి వారు ఇది తినడం తగ్గించాలి. మీ రోజువారీ ఫుడ్ డైట్ లో బ్రౌన్ రైస్‌ను చేర్చండి. ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగవడంతో పాటు బరువు నియంత్రణ, షుగర్ కంట్రోల్, జీర్ణవ్యవస్థ శుభ్రత, ఎముకల బలహీనత తగ్గింపు వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

## వంట పాత్రల జిడ్డు వదిలించడానికి వేడి నీటిని ఉపయోగిస్తున్నారా?

వంటకు పాత్రలను శుభ్రం చేసేటప్పుడు చాలా మంది వేడి నీటిని ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా నూనెతో కూడిన జిడ్డు పాత్రలను శుభ్రం చేయడం, వంట పాత్రలపై అంటుకున్న నూనెను వదిలించడానికి చాలామంది వేడి నీటిని ఉపయోగిస్తారు. కానీ ఈ పద్ధతి అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. వంటకు వినియోగించే పాత్రలను శుభ్రం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే లేనిపోని చిక్కులకు ఇవే కారణం అవుతాయి. ముఖ్యంగా నూనెతో కూడిన జిడ్డు పాత్రలను శుభ్రం చేయడం గృహిణులకు అతిపెద్ద సవాల్. ఇవి ఓ పట్టాన శుభ్రం కావు. దీంతో వంట పాత్రలపై అంటుకున్న నూనెను వదిలించడానికి చాలామంది వేడి నీటిని ఉపయోగిస్తారు. కానీ ఈ పద్ధతి అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. పాత్రలపై జిడ్డును వేడి నీటితో తేలికగా శుభ్రం చేయవచ్చు. కానీ ఆ తర్వాత సంభవించే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అసలెందుకు వేడి నీటితో పాత్రలను శుభ్రం చేయకూడదో ఇక్కడ తెలుసుకుందాం. జిడ్డైన పాత్రలను శుభ్రం చేయడానికి వేడి నీటిని ఉపయోగించడం వల్ల.. అందులో ఉపయోగించే ఆహారంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే వేడి నీటితో జిడ్డు పాత్రలను కడిగినప్పుడు.. వాటిపై మురికి నీరు బలంగా అంటుకుపోతుంది. పాత్రలపై వేడి నీరు చల్లారిన తర్వాత, ఈ విధమైన మరకలు పాత్రలపై కనిపిస్తాయి. మీరు వేడి నీటిలో నాన్ స్టిక్ లేదా ఐరన్ పాత్రలను శుభ్రం చేస్తే.. దానిలోని ఉపరితల పూత మరింత ప్రభావితం అవుతుంది. వేడి నీరు పాత్రల్లో పగుళ్లకు కారణమవుతుంది. ముఖ్యంగా నాన్-స్టిక్ ప్యాన్‌లను వేడి నీటితో కడిగితే అవి త్వరగా పాడైపోతాయి. బదులుగా సబ్బుతో సున్నితంగా వీటిని శుభ్రం చేయాలి. ప్యాన్‌లను శుభ్రం చేసేటప్పుడు, తేలికపాటి డిష్‌వాషింగ్ సబ్బు లేదా ద్రవాన్ని ఉపయోగించాలి. ఇది పాత్రలకు హాని కలిగించకుండా మొండి మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. స్టీల్, ఉన్ని వంటివి కాకుండా మృదువైన సిలికాన్ స్క్రబ్బర్‌లను పాత్రలను శుభ్రం చేయడానికి ఎంచుకోవాలి. కఠినమైన స్క్రబ్బర్‌లు పాత్రలఉపరితలంపై గీతలు పడేలా చేస్తాయి. కంటైనర్ పైన ఉన్న రక్షిత పొరలను దెబ్బతీస్తాయి.



# కోడిగుడ్డుతో పచ్చి కారం చేయండి



కోడిగుడ్డుతో చాలా రుచి కరమైన రెసిపీలు తిని ఉంటారు. ఈ సారి ఈ వంటకం కూడా తయారు చేయండి. అదే కోడి గుడ్డు పచ్చికారం. నోరు చప్పగా ఉన్నప్పుడు, ఏదన్నా వెరైటీగా తినాలి అనిపించినప్పుడు, జ్వరంలో ఉన్నప్పుడు కూడా ఈ కర్రీ చేసుకుని వేడి వేడిగా తినవచ్చు. కోడిగుడ్డు అంటే చాలా మందికి ఇష్టం. కోడి గుడ్డుతో ఎన్నో రకాల వంటలు తయారు చేస్తూ ఉంటారు. కోడి గుడ్డుతో ఏం చేసినా చాలా రుచిగా ఉంటాయి. ఈజీగా అయిపోయే కర్రీస్‌లో గుడ్లు కూడా ఒకటి. కోడిగుడ్డుతో చాలా రుచి కరమైన రెసిపీలు తిని ఉంటారు. ఈ సారి ఈ వంటకం కూడా తయారు చేయండి. అదే కోడి గుడ్డు పచ్చికారం. నోరు చప్పగా ఉన్నప్పుడు, ఏదన్నా వెరైటీగా తినాలి అనిపించినప్పుడు, జ్వరంలో ఉన్నప్పుడు కూడా ఈ కర్రీ చేసుకుని వేడి వేడిగా తినవచ్చు. ఒక్కసారి కోడి గుడ్డు పచ్చికారం చేశారంటే ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది. మరి కోడి గుడ్డు పచ్చికారం కర్రీ ఎలా తయారు చేస్తారు? ఈ రెసిపీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. కోడి గుడ్డు పచ్చి కారానికి కావాల్సిన పదార్థాలు: కోడి గుడ్డు, ఉల్లిపాయలు, పచ్చి మిర్చి, కొత్తిమీర తరుగు, కారం, ఉప్పు, పసుపు, అల్లం, వెల్లుల్లి, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, యాలకులు, జీలకర్ర, ధనియాలు, పెరుగు, కసూరి మేతి, గరం మసాలా, ఆయిల్. కోడి గుడ్డు పచ్చి కారం తయారీ విధానం: ముందుగా కోడిగుడ్లను ఉడికించి పొట్టు తీసి పక్కన పెట్టాలి. మిక్సీ తీసుకుని అందులో అల్లం, వెల్లుల్లి, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, యాలకులు, జీలకర్ర, ధనియాలు, పెరుగు, కొత్తిమీర వేసి మిక్సీ పట్టాలి. ఆ తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో ఆయిల్ వేసి వేడి చేయాలి. బిర్యానీ ఆకులు వేసి వేగాక.. ఉల్లిపాయలు, పచ్చి మిర్చి వేసి కలర్ మారేంత వరకు వేయించాలి. ఆ తర్వాత మిక్సీ పట్టిన పేస్ట్ వేసి ఆయిల్ పైకి తేలేంత వరకు ఫ్రై చేయాలి. ఈ పేస్ట్ బాగా వేగాక.. కారం, పసుపు, ఉప్పు, గరం మసాలా వేసి ఓ నిమిషం వేయించి నీళ్లు వేసి బాగా ఉడికించాలి. నీళ్లు వేశాక కోడి గుడ్లను కూడా వేసి ఉడికించాలి. కోడి గుడ్లను కట్ చేసి కూడా వేసుకోవచ్చు. కర్రీ దగ్గర పడుతున్నప్పుడు కొద్దిగా కొత్తిమీర, కసూరి మేతి చల్లి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే కోడి గుడ్డు పచ్చికారం సిద్ధం.

## శాకాహారం తినడమే ఆరోగ్యానికి మేలు..



నాన్ వెజ్ అంటే చాలా మందికి ప్రాణం. నాన్ వెజ్ తినడం బలం అనుకుంటారు. కానీ అది తినడం వల్ల వచ్చే ప్రాబ్లమ్స్ అన్నీ ఇన్నీ కావు. నాన్ వెజ్ ఎక్కువగా తింటే గుండెపై ఎఫెక్ట్ పడుతుంది. కాబట్టి నాన్ వెజ్ కంటే శాకాహారం తినడమే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాన్ వెజ్ అంటే చాలా మంది ఇష్ట పడి మరీ తింటారు. ముక్క లేనిదే ముద్ద దిగదు. ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో మాంసాహారంతో చేసిన ఫుడ్స్ తీసుకుంటారు. నాన్ వెజ్ వల్ల కూడా శరీరానికి కొన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయినా మాంసాహారం కంటే శాకాహారం తినడమే ఆరోగ్యానికి మేలని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది గుండె పోటుతో ఎక్కువగా మరణిస్తున్నారు. గుండె ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండి పని చేయాలంటే శాకాహారమే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శాకాహారం తీసుకోడం వల్ల గుండెకు ఏంతో మేలు జరుగుతుందని అంటున్నారు. శాకాహారంలో ఎక్కువగా కొవ్వు పదార్థాలు అనేవి ఉండవు. వీటి వల్ల రక్త ప్రసరణ అనేది సజావుగా సాగుతుంది. కొవ్వు ఉన్న ఆహారాలు తింటే బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది రక్త ప్రసరణకు అడ్డంకిగా మారుతుంది. దీంతో గుండె పని తీరు అనేది తగ్గుతుంది. శాకాహారం తీసుకోవడం వల్ల బీఎంఐ రేటు కూడా పెరుగుతుంది. వెజిటేరియన్ ఫుడ్ ఎక్కువగా తినేవారు ఎక్కువ రోజులు బతుకుతారు. ఓబెసిటీ, అధిక బరువు, బ్యాడ్ కొలెస్ట్రాల్, రక్త పోటు, డయాబెటీస్ అనేవి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. శాకాహారం ద్వారా ఫైబర్, ప్రోటీన్ కూడా ఎక్కువగా లభిస్తాయి. కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీని వల్ల ఎలాంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవు. శాకాహారులు జంక్ ఫుడ్‌కి కూడా దూరంగా ఉంటే మరింత మంచిది.

# వేప నూనెతో జుట్టు సమస్యలకు చెక్!



ప్రస్తుతం జుట్టు సమస్యలతో బాధపడేవారికి వేప నూనె ఒక మంచి పరిష్కారం. వేపలో యాంటీ సెప్టిక్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి, ఇవి జుట్టు, చర్మ సమస్యలను తగ్గిస్తాయి. వేప నూనెను ఇంట్లో సులభంగా తయారు చేసి జుట్టు కేర్ రొటీన్‌లో చేర్చుకోవచ్చు. ఈ నూనెను స్కాల్ప్‌పై మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరిగి, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరు జుట్టుతో పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం, చుండ్రు, పేలు, తెల్ల వెంట్రుకలు వంటి సమస్యలు బాగా చూస్తుంటాం. అయితే ఈ సమస్యలకు చక్కటి పరిష్కారం వేప నూనె అంటున్నారు వైద్య నిపుణులు. వేపలో యాంటీ సెప్టిక్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి జుట్టు, చర్మ సమస్యలను తగ్గించే లాభాలు అందిస్తాయి. వేప నూనెని ఇంట్లోనే తయారు చేసి జుట్టు కేర్ రొటీన్‌లో భాగంగా ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. వేప నూనెను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు.
తాజా వేపాకులను తీసుకుని బాగా క్లీన్ చేయండి. ఆ ఆకులను గ్రైండ్ చేసి పేస్టులాగా చేయండి. ఈ పేస్టును కొబ్బరి లేదా ఆలివ్ ఆయిల్‌లో కలిపి మిశ్రమంలా తయారు చేయండి. ఈ మిశ్రమాన్ని డబుల్ బాయిల్ పద్ధతిలో వేడి చేయాలి. వేడి చేసే సమయంలో నూనె రంగు మారుతుంది. ఇప్పుడు ఫిల్టర్ చేసి గాజు సీసాలో నూనెని స్టోర్ చేయండి.
ఇలా తయారైన వేప నూనెను వారానికి రెండు సార్లు జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేసుకోవాలి. జుట్టుకు నూనెను రాసి స్కాల్ప్‌పై మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. తద్వారా జుట్టు పెరుగుతుంది. ఈ నూనెను రాసిన తర్వాత 1 గంట సమయం వేచి ఉంచాలి. రాత్రంతా కూడా ఉంచవచ్చు. కానీ వేప నూనెకు కొంత చేదు వాసన ఉంటుంది. కాబట్టి గంటసేపు ఉంచిన తర్వాత మైల్డ్ షాంపుతో శుభ్రపరచడం మంచిది. వేప నూనెను మీ షాంపూలో కలిపి జుట్టును శుభ్రపరచడం వల్ల మీ జుట్టు సాఫ్ట్ గా ఉంటుంది. ఈ నూనెని కండీషనర్‌లో కలిపి జుట్టుకు అప్లై చేసి 5 నుంచి 10 నిమిషాలు పాటు ఉంచాలి. ఆపై షాంపుతో శుభ్రం చేయండి. ఇది స్కాల్ప్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. వేప నూనెలోని పోషకాలు జుట్టు రాలడం తగ్గించే పనిని చేస్తాయి. ఇది జుట్టును బలంగా, పొడుగ్గా పెంచుతుంది. వేపలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడంతో చుండ్రును తగ్గిస్తుంది. వేప నూనెను తలపై రాస్తే.. జుట్టు మృదువుగా మారి, పేల సమస్య తగ్గుతుంది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల జుట్టు దృఢంగా పెరుగుతుంది, అంతేకాదు, జుట్టు ఊడిపోకపోవడం, పొల్యూషన్ వల్ల కలిగే నష్టాలను కూడా తగ్గిస్తుంది. వేప నూనె రెగ్యులర్‌గా రాస్తే, జుట్టు తెల్లపడటాన్ని నియంత్రిస్తుంది. వేప నూనెని హెయిర్ కేర్ రొటీన్‌లో భాగంగా చేర్చడం వల్ల జుట్టు సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. దీని సహాయంతో జుట్టు బలంగా, ఆరోగ్యంగా పెరిగిపోతుంది. కొంతమంది వ్యక్తులకు ఇది కొంత ఇబ్బంది కలిగిస్తే.. ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి తర్వాత వాడటం మంచిది.

బిజినెస్

# ఎంఎస్ఎంఈలకు ఊతం

## ఆ బ్యాంకుల ఖాతాదారులకు గుడ్ న్యూస్.. ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లు భారీగా పెంపు



ఫిబ్రవరి 7న జరిగే ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ నిర్ణయం కంటే ముందు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యాక్సిస్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లతో సహా అనేక బ్యాంకులు జనవరిలో ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశానికి ముందు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను మార్చాయి. జనవరిలో తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను మార్చి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై ఏ స్థాయిలో వడ్డీ రేట్లు పెరిగాయో? తెలుసుకుందాం.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ఏడు శాతం వడ్డీ రేటుతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ 303 రోజుల కొత్త ఎఫ్‌డీ స్కీమ్‌ను లాంచ్ చేసింది. సాధారణ పౌరులకు 6.7 శాతం వడ్డీ రేటుతో అందుబాటులో ఉండే ఈ స్కీమ్ ఈ ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఏడు రోజుల నుంచి పదేళ్ల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 3.50 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 400 రోజుల పదవీకాలం అత్యధిక వడ్డీ రేటు 7.25 శాతం అందిస్తుంది.



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎసఎంఈ) రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించారు. ఎంఎసఎంఈల వర్గీకరణకు సంబంధించిన పెట్టుబడి పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ లిమిట్‌ను 2 రెట్లు పెంచారు. రూ.2.5 కోట్ల వరకు పెట్టుబడి, రూ.10 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన వాటిని సూక్ష్మ పరిశ్రమగా పరిగణిస్తారు. రూ.25 కోట్ల వరకు పెట్టుబడి, రూ.100 కోట్ల వరకు టర్నోవర్ కలిగినవి చిన్న స్థాయి పరిశ్రమల పరిధిలోకి వస్తాయి. రూ.125 కోట్ల వరకు పెట్టుబడి, రూ.500 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన వాటిని మధ్య స్థాయి పరిశ్రమగా పరిగణిస్తారు. ఎంఎసఎంఈలు సామర్థ్యాన్ని విస్తరించడంతోపాటు సాంకేతిక ఆధునీకరణకు, మరింత మూలధన లభ్యత మెరుగుపడేందుకు ఇది దోహదపడనుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వాటి వ్యాపార వృద్ధిపై నమ్మకం పెంచడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించేందుకు ఇది దోహదపడనుందన్నారు. ప్రస్తుతం దేశంలో కోటికి పైగా రిజిస్టర్డ్ ఎంఎసఎంఈలు ఉన్నాయి. వీటిల్లో 7.5 కోట్ల మంది పనిచేస్తున్నారు. దేశ తయారీలో 36 శాతం, ఎగుమతుల్లో 45 శాతం వాటా వీటిదేనని ఆమె పేర్కొన్నారు. సూక్ష్మ పరిశ్రమల తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా రూ.5 లక్షల క్రెడిట్ లిమిట్‌తో కూడిన క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న మైక్రో కంపెనీలకు ఈ కార్డులు అందుబాటులో ఉంటాయని, తొలి ఏడాదిలో 10 లక్షల కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న స్థాయి పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ పథక పరిమితిని ప్రభుత్వం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచింది. తద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు ఈ పరిశ్రమలకు అందుబాటులో వస్తాయని తెలిపారు. అంతేకాదు, వాటికి ఆర్థిక సమస్యల్లేకుండా మంచి పనితీరు కనబరుస్తున్న ఎగుమతి ఎంఎసఎంఈలకు రూ.20 కోట్ల వరకు టర్మ్ లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది.

5 లక్షల మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దీని ద్వారా వచ్చే ఐదేళ్ల పాటు రూ.2 కోట్ల వరకు టర్మ్ లోన్స్ అందించనున్నారు. స్టార్టప్‌లకు కూడా క్రెడిట్ గ్యారంటీ పథకం కింద కవరేజీని రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన 27 రంగాలకు రుణా లపై గ్యారెంటీ ఫీజును ఒక శాతానికి తగ్గించారు.

## ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు మొదలవుతుంది.. కారణాలు మీకు తెలుసా..




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి సాధారణ బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇది ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు వర్తిస్తుంది. అయితే భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు ప్రారంభమవుతుంది, దీనికి గల కారణాలు ఏంటనేది ఇక్కడ తెలుసుకుందాం.

**1. వ్యవసాయంతో సంబంధం**

భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై, మరుసటి సంవత్సరం మార్చి 31న ముగుస్తుంది. ఇది దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణంగా పంట కాలానికి సరిపోయే షెడ్యూల్ అని నిపుణులు చెబుతున్నారు. మన భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా భారతదేశం వ్యవసాయ దేశం. దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాలు ఉంటాయి. ఇది వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రైతులు సాధారణంగా జూన్-జూలైలో పంటలు విత్తడం ద్వారా, అక్టోబర్-మార్చిలో పంట కోస్తారు. ఇలాంటి పరిస్థితి లో ఈ షెడ్యూల్ ప్రకారం పనిచేయడం వల్ల ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రణాళికలు సిద్ధం చేయడం సులభం అవుతుంది.

**వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు**

ఆ క్రమంలో అంచనా వేసిన పంట ఉత్పత్తి ఆధారంగా, ప్రభుత్వం రాబోయే సంవత్సరానికి వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు మొదలైన వాటిని ప్రకటించుకోవచ్చు. ఉత్పత్తి చేసిన ధాన్యాలను జాగ్రత్తగా చూసుకోవచ్చు. దీంతోపాటు నిల్వ చేయడానికి సిద్ధం చేసుకోవచ్చు. ఈ కాలంలో రైతులు, వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు లాభాలను ఆర్జిస్తాయి. పంట ఉత్పత్తి అంచనాల ఆధారంగా, వారు నిర్ణయాలు తీసుకోవచ్చు. వారి ఖర్చులను ప్లాన్ చేసుకోవచ్చు. అందువల్ల ఈ పంట మార్పిడి కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. భారతదేశంలో వ్యవసాయాన్ని, దాని విధానాలను ప్రోత్సహించడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది.

**2. సాంస్కృతిక ఐక్యత**

భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం వైశాఖి లేదా చాంద్రమాన నూతన సంవత్సరం (హిందూ నూతన సంవత్సరం)తో సమానంగా వస్తుంది. ఈ కాల వ్యవధి ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఆర్థిక షెడ్యూల్‌ను వివరిస్తుంది. ఈ తేదీలను ఎంచుకునేటప్పుడు భారత ప్రభుత్వం ఈ సాంస్కృతిక సంప్రదాయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉంటుందని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో ఆర్థిక సంవత్సరాన్ని చంద్ర నూతన సంవత్సరంతో ప్రారంభించడం ద్వారా సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడం మరొక లక్ష్యం అయి ఉండవచ్చు.

**3. ఈ ప్రభావం కూడా..**

భారతదేశంలోని అనేక సంప్రదాయాలపై బ్రిటిష్ వారి ప్రభావం ఇప్పటికీ కనిపిస్తుంది. అనేక సంప్రదాయాలు బ్రిటిష్ సంప్రదాయాలచే ప్రభావితమయ్యాయి. అదేవిధంగా, ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి స్వయంచాలకంగా ప్రారంభం కాలేదు. ఇందులో బ్రిటిష్ వారు కూడా పెద్ద పాత్ర పోషించారు. నిజానికి భారతదేశంలో బ్రిటిష్ పాలనలో మొదటి బడ్జెట్‌ను 1860 ఏప్రిల్ 7న సమర్పించారు. అప్పుడు అది మే నుంచి ఏప్రిల్ వరకు ఉండేది. ఆ తరువాత ఈ వ్యవస్థ ఏడు సంవత్సరాలు కొనసాగింది. 1865లో బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ ఖాతాలను ఆడిట్ చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆ కమిషన్ మొదటిసారిగా ఆర్థిక సంవత్సరాన్ని జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఉంచాలని సిఫార్సు చేసింది. అయితే బ్రిటిష్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. ఎందుకంటే వలస ప్రభుత్వం కూడా భారతదేశ ఆర్థిక సంవత్సరాన్ని బ్రిటన్ ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా ఉంచాలని కోరుకుంది. అందువల్ల కమిషన్ సిఫార్సులను విస్మరించి, బ్రిటిష్ వారు భారతదేశ ఆర్థిక సంవత్సరాన్ని 1867లో ఏప్రిల్ 1 నుంచి మార్చి 31కి మార్చారు.

**4 ప్రపంచంతో పాటు వేగం పెంచుకోవాల్సిన అవసరం**

భారతదేశంలో ఏప్రిల్ 1 నుంచి ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించడానికి మరొక కారణం ఉంది. దేశ ఆర్థిక కార్యకలాపాలను ప్రపంచ స్థాయిలతో సమానంగా ఉంచడం కావచ్చు. భారతదేశం ఏప్రిల్ నుంచి మార్చి వరకు అనుసరించే ఆర్థిక క్యాలెండర్‌ను దాని ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలైన కెనడా, యూకే, న్యూజిలాండ్, హాంకాంగ్ కూడా అనుసరిస్తాయి. ఇటువంటి ఏకరూపత వల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది. ఈ దేశాలన్నీ భారతదేశంతో ఆర్థిక లావాదేవీలను మరింత సులభంగా నిర్వహించుకోవచ్చు.

**5. చట్టంలో కూడా నిబంధన**

అయితే ఎప్పటికప్పుడు, ఆర్థిక సంవత్సర క్యాలెండర్‌లో మార్పుల కోసం డిమాండ్లు వస్తూ ఉంటాయి. ప్రభుత్వం అలా చేయడం కూడా సాధ్యమే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 367(1) ప్రకారం ఆర్థిక సంవత్సరాన్ని జనరల్ క్లాజుల చట్టం, 1897 ప్రకారం నిర్ణయించాలి. ఈ చట్టం ప్రకారం భారతదేశ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై మార్చి 31న ముగుస్తుంది. అయితే అదే చట్టం ప్రైవేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమకు నచ్చిన ఆర్థిక సంవత్సరాన్ని ఎంచుకునే స్వేచ్ఛను కూడా ఇస్తుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఇష్టానుసారం ఆర్థిక సంవత్సరాన్ని ఎంచుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం కోరుకుంటే జనరల్ క్లాజుల చట్టం-1897ను సవరించడం ద్వారా ఆర్థిక సంవత్సరం కాల వ్యవధిని మార్చుకోవచ్చు.

# అదరగొట్టిన అమ్మాయిలు

స్పోర్ట్స్

## అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం




వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

**అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష**

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్‌లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.

ఇక టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్ తో అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష ఫైనల్ లోనూ మెరుపులు మెరిపించింది. మొదట తన స్పిన్ బౌలింగ్ తో దక్షిణాఫ్రికాకు చుక్కలు చూపెట్టింది. 4 ఓవర్లలో 15 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్ల పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలోనూ మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. దక్షిణాఫ్రికా బౌలర్లకు ఏ మాత్రం అవకాశమివ్వకుండా బౌండరీలతో చెలరేగింది. 33 బంతుల్లో 8 ఫోర్ల సహాయంతో 44 పరుగులతో నాటౌట్ గా నిలిచి టీమిండియాను విజయ తీరాలకు చేర్చింది. తద్వారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను అందుకుంది.

ఈ ప్రపంచకప్ టోర్నీఆసాంతం అద్భుతంగా రాణించింది త్రిష. మొత్తం ఏడు మ్యాచుల్లో 77 సగటుతో మొతకతం 309 పరుగులు సాధించింది. తద్వారా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ గా నిలిచింది. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది. స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో త్రిష కేవలం 59 బంతుల్లోనే 110 పరుగులు సాధించింది.

**ఆల్ రౌండ్ పెర్ఫామెన్స్ తో..**

ఇక బౌలింగ్ విభాగంలోనూ త్రిష అదరగొట్టింది. కీలక సమయాల్లో తన స్పిన్ మ్యాజిక్ ను చూపిస్తూ బ్యాటర్లను పడగొట్టేసింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ లో త్రిష అద్భుతంగా బౌలింగ్ చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. కీలకమైన మూడు వికెట్ల పడగొట్టి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించింది. మొత్తానికి తన ఆల్ రౌండ్ పెర్ఫామెన్స్ తో భద్రాచలం పేరు మార్మోగిపోయేలా చేస్తోంది త్రిష.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరే జట్లు ఇవే..

**ఆ టీమ్‌కు అంత సీన్ లేదంటున్న దిగ్గజాలు**




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి. పాకిస్థాన్, భారత్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, అఫ్ఘానిస్థాన్, ఇంగ్లాండ్‌లు ఈ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. అయితే ఈ ఎనిమిది జట్లలో ఈసారి భారత్, ఆస్ట్రేలియాలు ఫైనల్ ఆడుతాయని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పాడు. గత మూడు ఐసీసీ టోర్నీల్లో భారత్, ఆస్ట్రేలియాలు రెండుసార్లు ఫైనల్ ఆడాయి. ఈ రెండు జట్లు 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, 2023 వన్డే ప్రపంచకప్‌లో తలపడ్డాయి. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఈ రెండు జట్ల మధ్యే ఫైనల్ పోరు జరగవచ్చని పాంటింగ్ చెప్పాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ మాదిరిగానే ఈసారి భారత్, ఆస్ట్రేలియాలు తలపడడం దాదాపు ఖాయమని రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఇక ఐసీసీ రివ్యూ షోలో రవిశాస్త్రి మాట్లాడుతూ, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, భారత్, ఆస్ట్రేలియా జట్లు సెమీ స్ చేరతాయని అంచనా వేశాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనలిస్టులు భారత్-ఆస్ట్రేలియాలను దాటుకుని.. ఇతర జట్లు ఫైనల్ చేరడం కష్టమే అని అంచనా వేశాడు. పాకిస్థాన్ కూడా సెమీస్ చేరడం కష్టమే అని రవిశాస్త్రి అంచనా వేశాడు. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీని వన్డే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. అందుకే ఈసారి కూడా వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్ ఆడిన జట్లే టైటిల్ గెలుచుకునే ఫేవరెట్ జట్లుగా గుర్తింపు పొందాయి. దీని ప్రకారం వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా జట్లు ఫైనల్ ఆడతాయో లేదో చూడాలి.

**ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు:**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా.


**ఛాంపియన్స్ ట్రోఫీ ఇండియా షెడ్యూల్:**

భారత్ - బంగ్లాదేశ్: ఫిబ్రవరి 20 (దుబాయ్)
భారత్ - పాకిస్థాన్: ఫిబ్రవరి 23 (దుబాయ్)
భారత్ - న్యూజిలాండ్: మార్చి 2 (దుబాయ్)
సెమీ-ఫైనల్ (అర్హత సాధిస్తే): మార్చి 4 (దుబాయ్)
ఫైనల్ (అర్హత సాధిస్తే): మార్చి 9 (దుబాయ్)

# ఆయన్ను తలచుకుంటూ వేదికపై రావడం



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ చాలా గ్యాప్ తర్వాత మీడియా ముందుకు వచ్చారు. ఇటీవల ఆమె ఓ ఫ్యాషన్ షోలో పాల్గొని సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ దివంగత రోహిత్ బాల్‌కు నివాళిగా శనివారం ఏర్పాటు చేసిన షోలో ఆమె పాల్గొన్నారు. ర్యాంప్ వాక్ చేసిన అనంతరం రోహిత్ బాల్‌ను గుర్తు చేసుకున్నారు. స్టేజి పైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రోహిత్ బాల్‌తో సోనమ్ కపూర్‌కు మంచి అనుబంధం ఉంది. ఆయన డిజైన్ చేసిన దుస్తులను ఆమె ఎక్కువగా సెలక్ట్ చేసుకునేవారు. ఈ షోలో పాల్గొవడానికి ముందు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "కళాత్మకత, దార్శనికతతో భారతీయ ఫ్యాషన్ రంగాన్ని లెజెండరీ రోహిత్ బాల్ ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లారు. ఆయన్ని గుర్తు చేసుకుంటూ ర్యాంప్‌పైకి అడుగుపెట్టడం భావోద్వేగంగా ఉంది. ఇది స్ఫూర్తిదాయకమైన ప్రయాణం" అని ఆమె పేర్కొన్నారు. 1961 మేలో శ్రీనగర్‌లో జన్మించిన రోహిత్ బాల్.. 1986లో తన సోదరుడు రాజీవ్‌తో కలిసి కెరీర్‌ను ప్రారంభించి దేశంలోని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్‌గా గుర్తింపు పొందారు. ఈ రంగంలో తనదైన ముద్ర వేసి అనేక అవార్డులు అందుకున్నారు. గతేడాది నవంబర్‌లో ఆయన మృతి చెందారు.




## హ్యాట్రిక్ కాంబినేషన్..

# ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ నాని ఓదెల2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.

ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని-అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని- శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.




# ఆకాశంలో ఒక తారలో లక్కీభాస్కర్ హీరో దుల్కర్ సల్మాన్

గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలోవిడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# హాస్య మూవీస్ బ్యానర్‌లో కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం. మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న హస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# గ్లోబల్ రేంజ్‌లో పుష్ప2 ట్రెండింగ్

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా థియేటర్లలో విడుదలై రెండు నెలలైంది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించింది. 'బాహుబలి 2' కలెక్షన్లను సైతం అధిగమించింది. ఇక కొన్ని రోజుల క్రితమే ఓటీటీలోకి పుష్ప 2 వచ్చేసింది. ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ లోనూ ఈ మూవీ రికార్డులు బద్దలు కొడుతోంది. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోన్న పుష్ప 2 సినిమాకు ప్రత్యేక గౌరవం దక్కింది. అదేంటంటే.. ఇక నెట్ ఫ్లిక్స్ తన సోషల్ మీడియా అధికారిక ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ బయో చేంజ్ చేసింది. దిస్ పేజ్ అండర్ పుష్ప రూల్ అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చింది. అంటే మొత్తానికి నెట్ ఫ్లిక్స్ ను కూడా పుష్ప రాజ్ నే రూల్ చేస్తున్నాడన్నమాట. 'పుష్ప 2' సినిమా డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను 'పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ లో చేర్చారు. ఇప్పుడు దీనినే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. 'పుష్ప 2' చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలో హిందీ వెర్షన్ ను కూడా స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు చిత్ర బృందం తెలిపింది.
'పుష్ప 2' సినిమా ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. డిసెంబర్ 05న విడుదలైనప్పుడు లేని 25 నిమిషాల అదనపు సన్నివేశాలను 'పుష్ప 2' సినిమాలో కూడా చేర్చి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేశారు. 'పుష్ప 2' చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com